

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 28, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## ఆర్థిక అక్షరాస్యతపై.... అవగాహన పెంచుకోవాలి

16 పేజీలో

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



*ములుగు, ప్రభాతవార్త :*

ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందిచుకోవాలని, ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారం 2024 లో భాగంగా కలెక్టరేట్ వద్ద 2 కె రన్ ను ములుగు కలెక్టరేట్ నుండి బండారు పల్లి గిరిజన భవన్ ర్యాలీని కలెక్టర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వ్

16 పేజీలో



**తెలంగాణలో గృహ లక్ష్మి, మహాలక్ష్మి పథకాలను ప్రారంభించిన సీఎం రేవంత్**

**తెలంగాణలో ఆరు గ్యారంటీల అమలు**

-హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

# ఫ్రీ' కరంటే... రూ.500లకే గ్యాస్ అమలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా కొలువైన కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీమతి సోనియాగాంధీ తెలంగాణ ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాల్లో భాగమైన ఆరు గ్యారంటీల అభయహస్తం పథకాలను అమలు పరచడంలో సీఎం రేవంత్‌రెడ్డి సఫలీకృతమయ్యాడు. తెలంగాణ సీఎంగా పగ్గాలు చేపట్టిన రోజే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు పరుస్తామని తెలంగాణ పారదర్శకమైన ప్రజాపాలనను అందిస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా చేవెల్ల నుండి రూపాయలు 500కే గ్యాస్ సిలెండర్, పేదలకు 200 యూనిట్ల వరకు ఫ్రీకరెంట్, మహాలక్ష్మి, గృహలక్ష్మి పథకాలను ప్రారంభించారు. గతంలో నాలుగు హామీలు అమలవుతుండగా సీఎం రేవంత్ ప్రారంభించిన పథకాలతో ఆరు గ్యారంటీలు వెంటనే అమల్లోకి వస్తాయని సంబంధిత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా వెంటనే వీటి అమలు కోసం అధికారులు తలమునుకలయ్యారు. ప్రతిపక్ష పార్టీ అయిన బిఆర్ఎస్ విమర్శలను తిప్పకొడుతూ తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారంటీల అమల్లోకి తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆరు గ్యారంటీల అమలే కాకుండా నిరుద్యోగులకు ఉద్యోగాల నోటిఫికేషన్‌తో తీపి కబురు చెప్పారు. ఏక కాలంలో రూ.2లక్షల రైతు రుణమాఫిని చేస్తామని చెప్పినట్లుగానే రుణమాఫీ కోసం రాష్ట్ర

7పేజీలో

## తెలంగాణలో కమలం... వికసించేనా..?




**-కారు పార్టీకి హ్యాండిచ్చింది అందుకేనా..!**

**-అధికార కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయమంటున్న బిజెపి శ్రేణులు**

**-పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వ్యూహాత్మక అడుగులు**

**-వాడిపోతున్న గులాబి పార్టీ**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో తాము ఒంటరిగానే పోటీచేస్తామని బిజెపి అగ్రనేత హమీద్‌షా ప్రకటించిన విషయం విధీతమే. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గోర పరాజయం పాలైన గులాభి పార్టీ వ్యూహాత్మకంగా లోక్ సభ ఎన్నికల్లో బిజెపితో దోస్తీ కడుతుందన్న ఊహాగానాలు గత కొంత కాలంగా వినపడ్డ విషయం విధీతమే. మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు త్వరలోనే హస్తీనా టూర్ ఉంటుందని లోక్ సభ ఎన్నికల్లో బిజెపి అగ్రనేతలతో చర్చించవచ్చనే ఊహాగానాలు గత పక్షం రోజుల నుండి వెలువడుతున్న విషయం విధీతమే. కాగా బిజెపి అగ్రనేత హమీద్‌షా ఇటీవలనే తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని స్పష్టం చేయడంతో ఒకింత గులాభి అధినేత కేసిఆర్‌కు కమలం పార్టీ షాకిచ్చి నట్లయింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవ్వడమే కాకుండా రాష్ట్రంలో..

2లో..

## విజ్ఞాన శాస్త్రంలో విశ్వ గురువుగా.. భారత్

**-నేడు జాతీయ సైన్స్ డే**

**-సైన్స్ డేపై ప్రత్యేక కథనం**

**-ప్రభాతవార్తతో.. ఓదెల చంద్రమౌళి, సైన్స్ ఉపాధ్యాయుడు ముఖాముఖి**

*నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

జాతీయ సైన్స్ డే ఫిబ్రవరి 28 సందర్భంగా సైన్స్ పట్ల ప్రతి వ్యక్తికి అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రముఖ సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళితో ప్రభాతవార్త ముఖాముఖి.ఈ భూమి మీద ప్రతి సమస్యకు సమాధానం సైన్స్,అదేవిధంగా ప్రతి సమస్యకు కారణం సైతం సైన్స్.సమస్యకు పరిష్కారాన్ని చూపేదే సైన్స్!ప్రపంచానికి విజ్ఞానాన్ని నేర్పిన విశ్వ గురువుగా భారత్! మన భారతీయ సంస్కృతి సాంప్రదాయం, విజ్ఞానమా!... అజ్ఞానమా! ఈ భూమిపైన జీవజాలం అంతరించిపోనుందా! మనిషి ఆయుష్షు 300 సంవత్సరాలకు పెరిగేనా! ఫిబ్రవరి 28 సైన్స్ డే సందర్భంగా మనం ఈ విషయాలను గూర్చి చర్చిద్దాం.సైన్స్ లేకుండా నాగరికత లేదు,నాగరికత అనేది సైన్స్ పైనే ఆధారపడి ఉంటుంది.సైన్స్ అనేది ఒక క్రమ పద్ధతి ప్రకారం మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశీలించడం.ప్రయోగాలు చేయడము అన్వేషించడం,జీవన విధానాలను మారుతున్న కాలానికి అనుగుణంగా మార్చడం.సైన్స్ అనేది కేవలం ఒక కొత్త పరికరాన్ని

7పేజీలో



2లో..

## మేడారంపై అద్దం పడుతున్న వైఫల్యం

**-నిఘా విభాగం నిద్రపోయిన తీరు వ్యవహారం**

**-విచ్చలవిడిగా మద్యం దోపిడి**

**-పోలీసుల దృష్టికి వెళ్ళినా పట్టింపేది ...?**

**-ఎక్కడ కానరాని ఎక్సైజ్ శాఖ**

**-చెక్‌పోస్టుల వద్ద రానివ్వని కోళ్ళ వ్యాన్‌లు**

**-ముఖ్యులకు కాకుండా ఇతరులకు వెళ్ళిన వీఐపీ, వీవీఐపీ పాసులు**

*మేడారం, ప్రభాతవార్త :*

దేవతలను సులువుగా దర్శనం చేసుకోవాల్సిన లక్షలాది మంది భక్తులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు నిర్లక్ష్యం నిలువటద్దంగా

## న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని... విజయవంతం చేయాలి

వివరాలు 9 లో..

**-కలెక్టర్ సిక్తాపట్నాయక్**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

హనుమకొండలో త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వం శాఖల

# తెలంగాణలో కమలం వికసించేనా...?

**మొదటి పేజి తరువాయి :**

ప్రకటించిందే తడువుగా ఈ నెల ఆకరిలోగా సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు పరుచబోతున్నామని సీఎం రేవంత్ టీమ్ ప్రకటించిన విషయం తెలిసిందే. లోక్ సభ ఎన్నికలపై అధికార హస్తం పార్టీ ఫోకస్ పెట్టి గెలుపు గుర్రాలను భరిలో దించాలని పది నుంచి 15 సీట్లలో విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహరచన చేస్తుంది. కాగా గతంలో తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని విధంగా కమలం పార్టీ నాలుగు ఎంపీ స్థానాలను గెలుచుకొని ఓటు బ్యాంకు శాతం పెంచుకోవడంతో పాటు నిర్మాణాతమ్మకంగా పార్టీని భలోపేతం చేస్తూ వస్తుంది. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. కాగా ఎన్నికలు వచ్చినప్పుడల్లా మాత్రమే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి బిఆర్ఎస్‌ను నామమాత్రంగా విమర్శించడం వలన ముఖ్యంగా డిల్లీ లిక్కర్ కేసులో కల్లకుంట్ల కవితను అరెస్టు చేయకపోవడం బండి సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించక పోవడం, రాష్ట్రంలో కమలం పార్టీకి కొంత మైనస్ అనే చర్చ రాజకీయ వర్గాల్లో సైతం జోరందుకుంది. మొత్తం తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలు ఉండగా గతంలో బిజెపి గెలుచుకున్న నాలుగు ఎంపి స్థానాలకు రెట్టింపుగా మరో నాలుగు ఎంపి స్థానాలు గెలువాలని వ్యూహరచనతో బిజెపి అగ్రనేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. క్రమ క్రమంగా తెలంగాణ రాష్ట్రంలో గులాభి పార్టీ గ్రాఫ్ పడిపోతుండటం తామే అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయ పార్టీగా ఎదగాలని 2028 తెలంగాణ టార్కెట్‌గా రాష్ట్రంలో అధికారం చేపట్టాలని ఒంటరి పోరుకు సిద్ధం అవుతుంది. డిల్లీలో దోస్తి గల్లిలో కుస్తీ అన్న అపవాదాన్ని తొలగించడమే లక్ష్యంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని దెబ్బకొట్టడానికి డిల్లీ బిజెపి పెద్దలు లోక్ సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను రచిస్తున్నారు. కాగా బిఆర్ఎస్ పార్టీ ఎలాగైన తన ఉనికిని చాటుకోవాలని కేసిఆర్ గులాభి శ్రేణులతో లోక్ సభ ఎన్నికలపై తమ అనుచరులతో రహస్య సమావేశాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఏదేమైనా త్వరలో జరుగనున్న లోక్ సభ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు గెలుచుకొని కమలం వికసిస్తుందా.. ఐదు నుంచి పది స్థానాలు గెలుచుకొని గులాభి పార్టీ తన ఉనికిని నిలబెట్టుకోవాలని వ్యూహాత్మకంగా గులాభి పార్టీ పావులు కదుపుతుంది. తెలంగాణలో పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తున్నామని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణలో ఉన్న ఆర్థిక సంక్షోభాన్ని వివరిస్తూ తమది ప్రజాప్రభుత్వమని నిరూపించుకోవడానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి అగ్రనేతలు సోనియా రాహుల్, ప్రియాంక మల్లికార్జున్ కార్గెల నేతృత్వంలో లోక్ సభలో విజయం సాధించడానికి సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, వ్యూహరచన చేస్తున్నారు. మరి ఏ పారీ పార్లమెంట్ ఎన్నికల్లో పగా వేస్తుందో వేచి చూడాలి.

# మేడారంపై అద్దం పడుతున్న వైఫల్యం

**మొదటి పేజి తరువాయి :**

దేవతలను సులువుగా దర్శనం చేసుకోవాల్సిన లక్షలాది మంది భక్తులు ఇబ్బందులు పడ్డారు. అధికారులు నిర్లక్ష్యం నిలువటద్దంగా వైఫల్యం కనిపిస్తుంది. స్థానిక పోలీసులను కాకుండా జిల్లా పోలీసులు వరంగల్, హైద్రాబాద్, ఇంకా పొరుగు జిల్లాలకు చెందిన పోలీసులను జాతరలో పెట్టారు. ముఖ్యంగా మూడు శాఖల అధికారులు విఫలం అవ్వడం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. జిల్లా పోలీసు బాస్ విధులకు వెళ్ళే అధికారులు సిబ్బందికి అవగాహన కల్పించాల్సి ఉండేది. కానీ మన వాళ్ళే కథా అని నమ్మకంతో ఆ నమ్మకాన్ని వమ్ము చేసి అపకీర్తిని మూటగట్టి వెళ్ళారనే విమర్శలు వస్తున్నాయి. జాతరలో చివరి సారిగా ఊరట్టం క్రాస్ ఆర్టీసీ వై.జంక్షన్ చిలకలగుట్టకు వెళ్ళే రోడ్డు, జీసీసీ సేల్స్ డిపో ఎదుట ఐటిడిఏ క్యాంపు ఆఫీసు పక్కన మూలమలువు వద్ద చివరి రోజున తాడ్వాయిలోని కమాన్ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. ఇక్కడే విధులు నిర్వహించాల్సిన పోలీసులు జిల్లా వాళ్ళు కాకపోవడం పొరుగు జిల్లాలకు చెందిన పోలీసులు ఉన్నారు. దీంతో బస్సులను తప్ప చిన్న చిన్న వాహనాలను లోపలికి వెళ్ళనివ్వలేదు. చిన్నబోయినపెల్లి నుండి కొండాయి ద్వారా అటవీ మార్గాల నుండి వెళ్ళేవారు. నానా ఇబ్బందులు పడ్డారు.

**-ముఖ్యమైన వాళ్ళకు కాకుండా ఇతరులకు వీఐపీ, వీవీఐపీ పాసులు**

ముఖ్యమైన వాళ్ళకోసం మాత్రమే వీఐపీ, వీవీఐపీ పాసులు వినియోగించాల్సి ఉంది. కానీ వాళ్ళకు ఇవ్వకుండా ఇతరులకు ఇవ్వడం మూలంగా వాహనాల రద్దీ జాతరలో పెరిగింది. ఆ పాసులు కలిగిన వాహనాలు విచ్చలవిడిగా వాహనాలు నడిచాయి. ఐటిడిఏ, జిల్లా కలెక్టర్ కార్యాలయం పోలీసు శాఖ ద్వారా ఈ పాస్‌ల వ్యవహారం నడిచిందనే విమర్శలు వస్తున్నాయి. అసలు అధికారులు నివ్వెర పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజకీయ నాయకులు కూడా ఈ సమయాన్ని ఆసరాగా చేసుకుని జాతరకు వెళ్ళారనే ఆరోపణలు వస్తున్నాయి. పోలీసు కుటుంబాలను చెక్‌పోస్టుల వద్ద ఉన్న పోలీసులు ఆపగా డిపార్టుమెంట్ అని చెప్పగానే లోపలికి పంపించారు. ఇదే విదంగా అనుకునే వాళ్ళు చాలా మంది కూడా ఆరోపించారు. దీంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. చెక్‌పోస్టు వద్ద ఉన్న పోలీసుల ఆదేశాల మేరకు ఈ విభాగం వాళ్ళు పెట్టింది పేరుగా నడుచుకున్నారు. జాతరకు వెళ్ళే భక్తులను వెనుతిరిగి చాలా మంది కూడా పస్ర నుండి నార్లాపురం మీదుగా వెళ్ళారు. ఈ గందరగోళం నెలకొన్న దానికి కారణం ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఇష్టం వచ్చినట్లుగా డిపార్టుమెంట్ వాళ్ళు పోలీసులు తమ కుటుంబాలను పంపించారు. అనే ఆరోపణలు వస్తున్నాయి. గద్దెల వరకు పోకపోవడంతో అడవిలోనే వాహనాలు నిలుపుకుని అక్కడే మొక్కులు సమర్పించుకున్నారు.

**-నిఘా విభాగం .. నిద్రపోయిన తీరు వ్యవహారం**

మహాజాతర సందర్భంగా భక్తులకు సులువుగా దర్శనం





చేసుకోవాల్సిందిగా చర్యలను చేపట్టే పోలీసులే అడ్డదారులు తొక్కగా ఈ విషయాన్ని పసి గట్టాల్సిన నిఘా విబాగం అధికారులే నిద్రపోయారనే విమర్శలు వస్తున్నాయి. జాతర పరిసరాల్లో 12 చెక్‌పోస్టులను పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ చెక్‌పోస్టులలో కూడా సంబంధిత వ్యక్తులను జాతరలకు పంపించడం జరిగింది. మొక్కులు చెల్లించే భక్తులను రానివ్వకపోవడంతో అడవిలోనే మొక్కులు చెల్లించుకున్నారు. దీంతో జాతరకు వెళ్ళాల్సిన భక్తులంతా అడవిలో ఉండడం గమనార్హంగా ఉందని అంటు న్నారు. ప్రజాప్రతినిదులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు విమర్శిస్తున్నారు.

**-విచ్చలవిడిగా మద్యం దోపిడి**

మహాజాతర సందర్బంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా సాగాయి. అంతే కాకుండా జాతర లోపల మద్యం అమ్మకాలను పెట్టిన నిర్వాహకులు భక్తులకు అమ్మేందుకు మధ్యవర్తులుగా బెల్ట్‌షాపుల యజమానులకు ఇవ్వాల్సి ఉంది. కానీ మద్యం ధరలను అధికంగా పెంచి ఇవ్వడం మూలంగా బెల్ట్‌షాపుల యజమానులు ఇబ్బంది పడ్డారు. అంతేకాకుండా మద్యం కావాల్సిన మద్యం ప్రియులు జాతర లోపల అధిక ధరలకు మద్యాన్ని కొనుక్కు న్నారు. గతంలో కంటే ఈ సారి జాతరలో మద్యం అమ్మకాలను యజమానులు నిలువుదోపిడి చేసి మద్యం అమ్మారని, దీంతో



మద్యం ప్రియుల నుండి దోపిడి చేసే విధంగా జేబులు గుళ్ళ చేశారని ఆరోపిస్తున్నారు. మహాజాతర చివరి రోజున జాతర లోపట ఏర్పాటు చేసిన మద్యం షాపుల వద్ద బెల్ట్‌షాపుల యజమానులు అధిక ధరలకు అమ్మవద్దని నిలదీసినప్పటికి పోలీసు అధికారులు కానీ, అటు ఎక్సైజ్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం ఆరోపణలకు దారి తీస్తుంది. అదిక ధరలకు మద్యం అమ్మకాలను నిరోధించాల్సిన అధికారులు పట్టించుకోలేదంటే ముడుపులకు అమ్ముడు పోయారనే విమర్శలు వస్తున్నాయి.

# నేడు తిరుగుపండుగ

**-పండుగ నిర్వహణకు సన్నద్ధం అయిన సమ్మక్క, సారలమ్మ పూజారులు**

**-ఎండోమెంట్ అధికారులు సహకరించాలని పూజార్ల విజ్ఞప్తి**

మేడారం, ప్రభాతవార్త :



మహాజాతర ముగిసిన మళ్ళీ బుధవారం నేడు తిరుగు పండుగను నిర్వహిస్తామని సమ్మక్క, సారలమ్మ పూజారులు తెలిపారు. మంగళవారం రోజున గద్దెల పక్కన విలేకర్లతో మాట్లాడుతూ .. తిరుగు పండుగను మహాజాతర వలెనే వైభవంగా నిర్వహించేందుకు అంతా సన్నద్ధం చేశామని తెలిపారు. పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు సిద్దబోయిన అరుణ్‌కుమార్, సిద్దబోయిన అనిల్‌కుమార్, మునేందర్, ముక్కెర కృష్ణ, సిద్దబోయిన సురేందర్, సిద్దబోయిన బొక్కెన్న, బోజారావు, జనార్ధన్, వెంకటేశ్వర్లు, పూజార్లంతా ఊరిలోని సమ్మక్క గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తారు. అనంతరం అక్కడి నుండి గద్దెల వద్దకు చేరుకుని గద్దెల వద్ద ప్రత్యేక పూజలు చేసి యాటపోతును సమ్మక్కకు మొక్కులుగా సమర్పిస్తారు. అనంతరం ఇండ్లలోనికి వెళ్ళి ఉపవాస దీక్షను చేస్తారు. దంతో మినీ జాతర పండుగ నిర్వహణ ముగుస్తుంది. వచ్చే ఆదివారం మంచి రోజును చూసుకుని



మేడారంలోని సమ్మక్క పూజారులు కన్నెపెల్లిలోని సారలమ్మ పూజారులు ఉదయాన్నే మూట ముళ్ళె సర్దుకుని అడవిలోనికి వన బోజనాలకు వెళ్తారు. అడవిలోని చెట్లకు మొక్కుకుని గ్రామస్తులంతా చల్లంగా ఉండాలని కోరుకుని పూజలు చేస్తారు.

# స్వయంపరిపాలన దినోత్సవం

కట్టంగూర్, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త

మండలంలోని ముత్యాలమ్మగూడెంలోని ప్రాథమిక పాఠశాల యందు మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా చక్కగా వ్యవహరించి పలువురి ప్రశంసలను పొందారు. ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థినివిద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జెల్లా మల్లిఖార్జున్, ఉపాధ్యాయులు మూడుదుడ్ల సత్యనారాయణ, కె.భవానీ తదితరులు పాల్గొన్నారు.



# పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

## తహశీల్దార్ రాజు

నెల్లికుదురు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

సమాజంలోని 0..5సంవత్సరాలలోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని పిఎచ్‌సిలో స్థానిక డాక్టర్ వంశీక్రిష్ణ అధ్యక్షతన పల్స్‌పోలియోకు సంబందించిన టాసుపోర్సు సమావేశాను నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు.అనంతరం స్థానిక డాక్టర్ వంశీక్రిష్ణ టాస్కు ఫోర్సు సమావేశాన్ని గురించి వివరిస్తూ మార్చి 3న పల్స్‌పోలియో నిర్మూలనే లక్ష్యంగా 0 నుండి 5సంవత్సరాలలోపు చిన్నపిల్లలకు మండల వ్యాప్తంగా 40 పోలియో కేంద్రాలతోపాటు 1 మొబైల్ కేంద్రం,మండల కేంద్రంలోని భస్టాండ్ సెంటర్లో ఓ పోలియో కేంద్రాన్ని ఏర్పాటు చేసి బస్సులు ద్వార వచ్చిపోయే ప్రయాణీకుల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.మండలంలోని చిన్న పిల్లల తల్లితండ్రులు గమనించి తమతమ పిల్లలకు తప్పనిసరిగ్గా మీ చిన్నారులకు పోలియో



చుక్కలు వేయించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పోలియో చుక్కల కార్యక్రమంలో మూడు రోజులు నిర్వహించబడుతుందని మార్చి 3న పోలియో చుక్కలు వేయించుకోని వారిని గుర్తించి ఇంటింటికి తిరుగుతూ మార్చి 4,5తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజ్,ఎంపిఓ పార్థసారధి,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వీగిపోయిన సహకార బ్యాంక్ అవిశ్వాసం

నెల్లికుదురు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలో నెల్లికుదురు,ఎర్రబెల్లిగూడెం,శ్రీరామగిరి మూడు సహకార బ్యాంక్‌లు ఉన్నాయి.వీటి పదవికాలం దాదపు సంవత్సర కాలం ఉన్నప్పటికి నెల్లికుదురు సహకార బ్యాంక్ ఛైర్మెన్‌గా ఉన్న కాసం లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డిపై 9మంది డైరెక్టర్లు అవిశ్వాసం పెట్టున్నట్లు సంబంధిత జిల్లా అధికారి డిసిఓకు ఈ నెల 8న లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన క్రమంలో మంగళవారం డిసిఓ సహకార కేంద్రంలో అవిశ్వాసంనకు సంబందించిన ఏర్పాట్లను చేశారు.కానీ సహకార బ్యాంక్‌లో మొత్తం డైరెక్టర్ల సంఖ్య 13,కానీ 9మంది డైరెక్టర్లు పిర్యాదు చేసినప్పటికి సమావేశానికి ఏ ఒక్కరు కూడ హాజరుకకాపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు డిసిఓ ఎన్ వెంకటేశ్వర్లు





తెలిపారు.కాగ ఓ విధంగా బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రేస్ పార్టీవారు అవిశ్వాసంనకు కార్యచరణ చేపట్టగా చివరికి బిఆర్ఎస్‌పై పెట్టిన కాంగ్రేస్ అవిశ్వాసం వీగిపోయినట్లైంది.

# పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలి

## ఎమ్మెల్యే రామచంద్రునాయక్

చిన్నగూడూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త

రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్దంగా ఉండాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రావుల రాంరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కావాల్సిన ఇందిరమ్మ కమిటీలను పూర్తిచేయాలన్నారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. మండలంలో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నివేదికను తనకు ఇవ్వాలని తహశీల్దారుకు సూచించారు. అక్రమ వ్యాపారాలను ఎవరు ప్రోత్సహించవద్దని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలుపుకునే పార్టీ అని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి గ్యాస్



సబ్సిడి, ఉచిత విద్యుత్ పథకాలను అమలు చేశారని రాబోయే రోజుల్లో మిగిలిన రెండు పథకాలను కూడా అమలు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, రాజేందర్‌రెడ్డి, పిల్లి వీరన్న, నగేష్, బిక్కు, కిరణ్, జీవన్, ఆదాం, జహంగీర్, ఉపేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

చిన్నగూడూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త

గత మూడు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని పల్లె దవాఖాన ఆయుర్వేదిక్ మెడికల్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఎల్.కరుణాకర్ కోరారు. మంగళవారం మండలకేంద్రానికి వచ్చిన ప్రభుత్వ విప్, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్‌కు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత మూడు నెలల నుండి జీతాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. బేసిక్ పే ఇవ్వాలని, వారిని పల్లె దవాఖానా మెడికల్ ఆఫీసర్‌గా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వాణి, ట్రెజరి షఫీ,



# 30కింటాళ్ళ నల్లబెల్లం పట్టివేత వాహనం సీజ్,ముగ్గురిపై కేసు నమోదు

నర్సింహులపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మండలంలోని రామన్నగూడెం శివారు నుండి అక్రమంగా తరలిస్తున్న 30కింటాళ్ళ నల్లబెల్లంతోపాటు 2క్వింటాళ్ళ పటికను పట్టుకుని,వాహనం సీజ్ చేయడంతోపాటు ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సతీష్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...రామన్నగూడం క్రాస్ వద్ద పోలీసులు తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో టాటా వాహానం నెంబర్ లేకుండా ఉన్న వాహనం తిప్పుకుని వెళ్ళడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకుని తనిఖీ చేయగా అందులో 30కింటాళ్ళ నల్లబెల్లంతోపాటు 2క్వింటాళ్ళ పటికను స్వాధీనం చేసుకుని,దాసుతండాకు చెందిన గుగులోతు వీరన్న,హేమ,శ్రీనులపై కేసు నమోదు చేయడంతోపాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసులు రమేష్,రవి,విజయ్,యాకయ్య,డ్రైవర్లు సురేష్,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

# దళితుల ఆరాధ్యదైవం శ్రీసవార్ లచ్చమ్మ

నెల్లికుదురు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



దళితుల ఆరాధ్యదైవం కొంగు బంగారంగా కొలిచే మహిమాన్విత తల్లి శ్రీసవార్ లచ్చమ్మ అని మాజీ తొర్రూరు ఏఎంసీ వైస్ ఛైర్మెన్ జిలుకర యాలాద్రీ అన్నారు.మంగళవారం మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో దళితులు నిర్వహించుకుంటున్న శ్రీసవార్ లచ్చమ్మ పండగకు గ్రామకుల పెద్దలు ఆరెపల్లి రామచంద్రు,ఎర్ల మహేష్ పిలుపు మేరకు శ్రీసవార్ లచ్చమ్మను దర్శించుకుని పూజ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాదె గంగామధార్,జిలుకర యాకయ్య,జిలుకర కిష్టయ్య,ఆరెపల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు

# ఎస్సై పై సస్పెన్షన్ వేటు

ఆత్మకూరు.ఫిబ్రవరి27 ప్రభతవార్త



ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ప్రసాద్ ఎస్సైపై సస్పెన్షన్ వేటు పడింది అగ్రంపహాడ్ జాతరలో అకరణంగా తమ బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులు పెట్టి ఎస్సై ప్రసాద్ థర్డడిగ్రీ ప్రయోగించారని మాజి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆరోపిస్తు ఎస్సైపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన నేపధ్యం వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా విచారణ జరిపి మంగళవారం ప్రసాద్‌ను ఎస్సైపై సస్పెన్షన్ చేస్తు ఉతర్వులు జారిచేశారు.

# ప్రజాపంథ విలీన సభలను జయప్రదం చేయాలి

చిన్నగూడూరు,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథ విలీన మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారీత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బండపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరిగే మహాసభలకు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడికంటి వెంకన్న, యాకయ్య, లక్ష్మి,రామక్క, పృద్వి చరణ్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

## -కందిక చెన్నకేశవులు

నెక్కొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను విరించుకోవాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు సిపిఐ నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అండర్ బ్రిడ్జి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. రైతుల పట్ల నిరంకుశంగా వ్యవహరిసున్న నరేంద్రమోడికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రైతులకు వ్యతిరేకంగా నూతనంగా తీసుకొచ్చిన మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, రైతులు పండిస్తున్న పంటకు



మద్దతు ధర ప్రకటించే వరకు ఉద్యమాలు కొనసాగుతాయని అన్నారు. రాస్తారోకో అనంతరం నెక్కొండ తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కనుకుల దేవపాల మైదం యాదయ్య, సింగం లచ్చమ్మ, చెక్క సరిత, బానోతు జ్యోతి, నేతావత్ రాధిక, గౌరారపు నీలయ్య, గౌరారపు మౌనిక, బుజ్జి, దబ్బెట రవళి, దూలం రజిత, గౌరారపు సౌజన్య, భూపెల్లి కనకమ్మ, బట్టు సోని, బాగతి బిక్షపతి మాడుగుల చంద్రమ్మ జమాండ్ల పద్మ, బక్కి నర్సయ్య, సుగుణ పోన్నగంటి కనకమ్మ తితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని మదిరె గ్రామపంచాయతికి చెందిన బందెల సూరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నాయకులు కంచరకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, కూనమల్ల శ్రీనివాస్, రజినీకర్‌రెడ్డి, సింగతి రాజన్న, రూతన కంటి శ్రీనివాస్, పరుపాటి రఘుపతిరెడ్డి, కాలె రవి, విజేందర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, ప్రసాద్, కుమారస్వామి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు పోస్టర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని లింగగిరి గ్రామంలో సమాచార హక్కుచట్టం పరిరక్షణ కమిటి పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. వచ్చే నెల 21న హన్మకొండలో కమిటీ అవగాహన సదస్సు జరుగనుంది. ఈ మేరకు కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ఆధ్వర్యంలో కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పౌరులకు సమాచార హక్కు చట్టం ఒక ఆయుదం లాంటిదన్నారు. ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని అన్యాయంపై యుద్ధం చేయాలన్నారు. ఇట్టి సదస్సుకు ప్రజలకు అధిక సంఖ్యలో తరళివచ్చి విజయవంతం చేయాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం దేవేందర్‌రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు సాదనబోయిన రాజు, మండల ప్రచార కార్యదర్శి కూస సుదర్శన్‌పటేల్, దాసరి రాము, కాట యాకాంతం, జీవన్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘం అధ్యక్షుడిగా సుధాకర్

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామంలో శ్రమశక్తి పురుషుల పొదుపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సూత్రపు సుధాకర్ ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా దొంతి సాయిలు ఉన్నారు. అలాగే పాలకవర్గ సభ్యులుగా ఎడ్ల రమేష్, పులి రమేష్, జెట్టబోయిన వీరభద్రయ్య, మెంతుల రమేష్, శంకుషి రంజిత్, సూర రంజిత్, రవికుమార్ తదితరులు ఉన్నారు.

# పాఠశాలల బసు డ్రైవర్ల మండల అధ్యక్షుడిగా రాజు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని ప్రైవేట్ పాఠశాల బస్సు డ్రైవర్ల సంఘం మండల అధ్యక్షులుగా లక్కరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన బస్సు డ్రైవర్ల సమావేశంలో ఆయనను ఎన్నిక చేయడం జరిగింది. అదేవిధంగా డివిజన్ కార్యవర్గ సభ్యులుగా పాశం మల్లికార్జున్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డ్రైవర్స్ యూనియన్ నాయకులు ఎన్నికైన వారిని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భాగవత్ రమేష్, టేకుల స్వామి, రఘు, అనిల్ కుమార్, సునీల్, ముప్పిడి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# పాపయ్యపేటలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తరగతి గదుల్లో పాఠాలు బోధించడం ఎంతో ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో హెచ్‌ఎంగా దిలీప్, డీఈవోగా నిఖిత, వ్యాయామ ఉపాధ్యాయుడిగా శ్రీకర్‌లు వ్యవహరించారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

విద్యార్థుల తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. 34 మందికి రక్త నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూర్‌వైజర్ రామెల్, సిబ్బంది లింగమూర్తి, సురేందర్, పుష్పలత, ఆశా కార్యకర్తలు, వసుమతి, మాధవి, అనిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.




# ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

## -గ్రామశాఖ అధ్యక్షులు మానేం మహేష్

కాళేశ్వరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ప్రతి ఒక్కటీ అమలు పరిచే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని, అందులో భాగంగానే మంగళవారం రూ.500లకే గ్యాస్, 200యూనిట్ల కరెంట్ ఫ్రీ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు రుణపడి ఉండాలన్నారు. 6గ్యారంటీలలో ఇదివరకే మహిళలకు మహాలక్ష్మి ఉచిత బస్సు, 10లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు చేసిందని, రానున్న రోజుల్లో మిగతా రెండు గ్యారంటీలను అమలు చేసే చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఆరు గ్యారంటీల వల్ల రాష్ట్రంలోని ప్రతి ఇంటికి లబ్ది చూకూరుతుందని, మాట తప్పని మడమ తిప్పని రాష్ట్ర ప్రభుత్వానికి పలుగుల గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మానేం మహేష్ ప్రకటనలో పేర్కొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు నాగేందర్ ఆత్మహత్య

కాళేశ్వరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



కాళేశ్వరం గిరిజన ఆశ్రమ పాఠశాలలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్న నాగేందర్ అనే ఉపాధ్యాయులు ములుగులోని గట్టమ్మ దేవాలయం సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హూటాహుటిన ఆసుపత్రికి చేర్చే క్రమంలో మృతి చెందినట్లు తెలిపారు. పోస్టుమార్టం కోసం మృతదేహన్ని మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. నాగేందర్ మృతితో బంధువులు, తోటి ఉపాధ్యాయులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతుడు నాగేందర్‌ది సిరిసిల్ల జిల్లా కాగా తోటి ఉపాధ్యాయులు, బంధువులు కలిసి మహదేవపూర్‌లోనే తన అంత్యక్రియలను జరపనున్నట్లు తెలిసింది. ఏదిఏమైనా కానీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్పాడడం పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు. కాగా ఆత్మహత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యాదవ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం

కాటారం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కాటారం సబ్ డివిజన్ కేంద్రమైన కాటారం మండలకేంద్రంలో మాదండి అనిల్ కుమార్ ఆయదవ్ రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందున సోనియాగాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్రఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు అఖిల భారత మహా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పాలాభిషేకం నిర్వహించిన అనంతరం ప్రధాన కూడిల రహదారిపై బాణసంచాలు కాలుస్తూ, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. కార్యక్రమంలో గడ్డం చంద్రయ్య యాదవ్, బోయిని రాజయ్య యాదవ్, గడ్డి మల్లేష్ యాదవ్, అబ్బినవేని ఐలయ్య యాదవ్, జిల్లెల మల్లేష్ యాదవ్, మొగిలి రాజ్ కుమార్ యాదవ్, కొడారి చిన్నమల్లు యాదవ్, జక్కుల పెద్ద ఐలయ్య యాదవ్, రాజయ్య యాదవ్, చంద్రయ్య యాదవ్, మొగిలి లచ్చయ్య యాదవ్, తొట్ల శ్రీశైలం యాదవ్, మూడెత్తుల రాజ్ కుమార్ యాదవ్, దుండ్ర చిన్న ఒదేలు యాదవ్, జక్కు రాజేందర్ యాదవ్, కట్ల ప్రతాఫ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మేడారం జాతరలో ఆర్టీసి కార్మికుల కృషి అభినందనీయం



ప్రభాతవార్త- బాలసముద్రం:

శ్రీమేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో నిబద్ధతతో పనిచేసిన ఉద్యోగులను టిఎస్ఆర్టీసి వరంగల్ డిప్యూటి రీజినల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్ అభినందించారు. మహాలక్ష్మి స్కీంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ స్కీమును జాతరలో సిబ్బంది విజయవంతంగా అమలు చేశారని, సిబ్బంది స్నేహభావంతో విధులు నిర్వరించి ఉచిత స్థాయి వృత్తి నైపుణ్యాన్ని కనబరిచారని ఆయన కొనియాడారు. డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు మాట్లాడుతూ టిఎస్ఆర్టీసి వరంగల్-1 డిపో ఉద్యోగులు మేడారం మహాజతర విజయవంతం చేయడంలో ఆర్టీసి డ్రైవర్లు, మెకానిక్‌లు, కండక్టర్ల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 18 నుంచి 25 వరకు భక్తుల కోసం ఏర్పాటు చేసి హైగ్రీవచారి ప్రత్యేక క్యాంపులో బస్సులను ప్రమాదరహితంగా నడిపి జాతరను విజయవంతం చేసిన ఆర్టీసి సిబ్బంది కృషి అభినందనీయమని పేర్కొన్నారు. మంగళవారం వరంగల్- డిపో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు, సెక్యూరిటీ సిబ్బంది, మిగతా ఉద్యోగులకు మిఠాయిలు పంపిణి చేశారు. జాతరలో భాగంగా వివిధ రూట్లలో రద్దీకి అనుగుణంగా డ్రైవర్ సోదరులు తమ సంపూర్ణ సహకారం అందించి అన్ని రూట్లలో బస్సులు నడిపి తమ నిబద్ధత చాటుకున్నారని ఈ సందర్భంగా మేనేజర్‌ని ప్రశంసించారు. వరంగల్ రీజియన్ డిప్యూటి రీజియన్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్, వరంగల్-1 డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్ చిమ్మని సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకటించిన బాండ్ డబ్బులు వెంటనే చెల్లించాలి: టీఎస్ఆర్టీసి, ఎస్‌డబ్ల్యూఎఫ్

ప్రభాతవార్త- బాలసముద్రం:

ఫిబ్రవరి 12న కొత్త బస్‌ల ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి, ఆర్ధిక శాఖమంత్రి ప్రకటించిన 2013 వేతన ఒప్పందం అరియర్స్ బాండ్ డబ్బులైన వెంటనే చెల్లించాలని టిఎస్ఆర్టీసి స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసి కార్మికుల సమస్యలపై మానిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క సమస్యపైన ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదని కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఎన్నికల ప్రణాళికలో పెట్టినట్లు 2017, 2021వ వేతన ఒప్పందాలు చేసి , వాటి ఆరియర్స్ కూడా చెల్లిస్తుందని, ఆగిపోయిన విలీన ప్రక్రియను సత్వరమే పూర్తి చేస్తుందని, కార్మిక ఉద్యమంలో విధించిన ఆంక్షలు ఎత్తివేసి ప్రజాస్వామ్య వాతావరణం కల్పిస్తుందని కార్మికులు ఎంతో నమ్మకంతో ఉన్నాడు. అయితే ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంలో కాని, ఆ తర్వాత కానీ, వాటిపైన మట్లాడకపోవడంతో కార్మికులలో నమ్మకం బీటలుబారిందన్నారు. అందరు చెప్పేవారే ఆర్టీసి కార్మికుల సమస్యలు ఎవరికి పట్టవు. ఒక నిర్లప్తతలోకి వెళ్లారు. ఇటువంటి దశలో ఆర్టీసి కార్మికులకు జనవరి 31న ముఖ్యమంత్రి శుభవార్త చెప్పారని రవాణా మంత్రి చేసిన ప్రకటనతో కొత్త ఆశలు చిగురించాయి. ఫిబ్రవరి 12న బస్సుల ప్రారంభోత్సవం సందర్భంలో 2013పే స్కేల్ బాండ్స్ కోసం 281 కోట్లు విడుదల చేస్తున్నామని, ఆలస్యం చేయకుండా ఆర్ధిక శాఖ మంత్రి వద్ద నుండి చెక్ తీసుకోవాలని బహిరంగ సభలో ప్రకటించారు. ప్రకటన చేసి 15 రోజులు అవుతున్నా బాండ్స్ డబ్బులు చెల్లింపుపై ఆర్‌టిసి యాజమాన్యం కానీ, ప్రభుత్వం కానీ ఇంత వరకు ప్రకటన చేయపోవడంతో ప్రభుత్వంపై తీవ్రమైన అసంతృతప్తి వ్యక్తమవడమేకాక అనేక అనుమానాలు, చర్యలు కార్మికుల మధ్యనే జరుగుతున్నాయన్నారు. అందుకని ప్రకటించిన బాండ్ పైసలు ఏ రోజున చెల్లిస్తారో ప్రకటించాలని, కోరుతున్నట్లు అలాగే ఎన్నికల హామీలైన 2017, 2021 వేతన ఒప్పందాలు చేసి ఆరియర్స్ చెల్లింపు, కార్మికోద్యమంపై నిర్భందం ఎత్తివేత, ప్రభుత్వ విలీనం సమస్యలపై కూడా స్పష్టత ఇచ్చి కార్మికులలో ఉన్న అసంతృప్తిని తొలగించాలని కోరారు.

## కంఠమహేశ్వర విగ్రహ ప్రతిష్టపన తేది ఖరారు

పర్వతగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

కంఠమహేశ్వర సురమాంబ సమేత ఎల్లమ్మ, మైసమ్మ విగ్రహ ప్రతిష్ట సుముహూర్తాన్ని వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో శ్రీకంఠమహేశ్వరసురమాంబ సమిత ఎల్లమ్మ, మైసమ్మ విగ్రహ ప్రతిష్ట సుముహూర్తాన్ని పర్వతగిరి కంఠమహేశ్వర స్వామి ఆలయంలో ఖరారు చేశారు. ఏప్రిల్ 15వ తేదిన మూలాదారణ, పటం కథ, 16వ తేదిన రెండవ కథ, 17వ తేదిన సురమాంబ కథ, 18వ తేదిన గ్రామ దేవతల తోరణాలు, 19వ తేదిన దేవతల ఊరేగింపు, 20వ తేదిన హోమం, 21వ తేదిన విగ్రహ ప్రతిష్టాపన, 22వ తేదిన బోనాలు, 23వ తేదిన బలిదానం కార్యక్రమాలు ఉంటాయి. కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ అధ్యక్షులు తీగల వీరస్వామిగౌడ్, మండల అధ్యక్షుడు రంగు జనార్ధన్‌గౌడ్, గ్రామ అధ్యక్షుడు పుల్లూరి సారయ్యగౌడ్, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్‌గౌడ్, ఉపాధ్యక్షులు రంగుకుమారస్వామిగౌడ్, దోనికల దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చీకటి యాకయ్యగౌడ్, సభ్యులు ముం శ్రావణ్‌గౌడ్, జనగాం శ్రీనివాస్‌గౌడ్, పంజాల మహేష్‌గౌడ్, బత్తిని రాజుగౌడ్, పెద్ద గౌడ్, రాజుగౌడ్, దొనికెల కొమురయ్య,గౌడ్, రాజుగౌడ్, మహేష్‌గౌడ్, రాజేష్‌గౌడ్, కక్కెర్ల హైలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ది

పర్వతగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలతో ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరనుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం అవుతున్న గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలు ఎంతో సంతోషకరమైన కార్యక్రమాలను ఆయన అన్నారు. మాటిస్తే తప్పని పార్టీ అది కాంగ్రెస్ పార్టీ అని కథ గత ప్రభుత్వంలో ఇచ్చిన వాగ్ధానాలు కాలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాటిస్తే తప్పదని ఎన్నికల్లో సమయం వచ్చిన హామీలన్నీ అమలు చేసేవిధంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం, ఇది ప్రజల పాలన బడుగు బలహీన వర్గాల పాలన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంక్షేమ పథకాలు అందేవిధంగా మా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. రాభోయే రోజుల్లో అనేక సంక్షేమ పథకాలు, పేద ప్రజలకు అందేవిధంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అనిల్‌రావు, సొసైటి డైరెక్టర్ గంగాధర్‌రావు, సీనియర్ నాయకులు రాఘవులు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ నరుకుడు రవీందర్, మండల అధ్యక్షులు దారం పూర్ణచందర్, సీనియర్ నాయకులు మాధవరావు, గోపనపల్లి దేవస్థానం డైరెక్టర్ బొట్ల వీరస్వామి, జంగా సాంబయ్య, మార్ కొండయ్య, సతీష్‌రావు, చింతకుంట్ల మల్లికార్జున్, ఎస్టీ సెల్ భాస్కర్‌నాయక్, బొట్ల వెంకటేశ్వర్లు, కనకరాజు సాయికృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆర్ధిక క్రమశిక్షణ కలిగి ఉండాలి

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ప్రతి ఒక్కరు ఆర్ధిక క్రమశిక్షణ కలిగి ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ సుబేదారిలోని ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫన ఇండియా ఆర్ధిక అక్షరాస్యత- అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆన్లైన్ లావాదీవేలపైన తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆర్ధిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు పొదుపును అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆర్ధిక అక్షరాస్యత అంశంపై మంచి కార్యక్రమాన్ని నిర్వహించారని కలెక్టర్ పేర్కొన్నారు. సమాజంలో జరుగుతన్న సైబర్ నేరాలపై విద్యార్థుల తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.




## ఎస్ఐ విజయ్‌కుమార్‌ను సత్కరించిన పోలీస్ కమీషనర్

ప్రభాతవార్త-బాలసముద్రం:



ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఈ నెల 12వ తేది నుండి 16వ తేది వరకు నిర్వహించిన 12వ ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్‌లో సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఫోటోగ్రఫి విభాగంలో స్వర్ణపథకాన్ని సాధించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఎస్ఐ విజయ్‌కుమార్‌ని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్‌కిషోర్‌ఝా మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పథకాన్ని గెలిచిన ఎస్ఐ విజయ్‌కుమార్‌కు ముందుగా అభినందన తెలియజేస్తూ ఇలాంటి పోలీస్ డ్యూటీ మీట్ల ద్వారా పోలీస్ అధికారులు, పోలీస్ విధుల్లో మరింత రాణించేందుకు దోహదపడుతాయని పోలీస్ కమీషనర్ తెలియజేశారు.

## త్రిపుర గవర్నర్‌ను ఘనంగా సన్మానించిన హోమియో డాక్టర్స్

ప్రభాతవార్త- సుబేదారి:



ఓరుగల్లు సిటిజన్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ఆత్మీయ పౌర సన్మానం హన్మకొండలోని డి కన్వేన్షన్ హాల్లో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్న్ శ్రీనల్లు ఇంద్రసేనారెడ్డిని ఓరుగల్లు హోమియోపతి మేడికల్ అసోసియేషన్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫన హోమియోపతి ఫిజీషియన్స్, హనుమకొండ వరంగల్ కమిటీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేశారు. అనంతరం ఆరోగ్యదర్శిని పక్షపత్రిక తొమ్మిదో వార్షికోత్సవ సంచికను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఐహెచ్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆరోగ్య దర్శిని పక్షపత్రిక ఎడిటర్ డా.పావుశెట్టి శ్రీధర్, ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డా.సుధాకర్‌రావు, అధ్యక్షులు డా.భీమగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డా.ఎన్.రాంబాబు, ట్రెజరర్ డా.బాసాని శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

ప్రభాతవార్త- బాలసముద్రం:



హన్మకొండ పట్టణం లోని 59,60 డివిజన్‌ల నుండి పలువురు యువకులు విశాల్ భవన్‌లో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కేతిడి దీపక్‌రె డ్డి, సోషల్‌మీడియా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి వారికి పార్టీ ఖండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీ పథకాలను, చేస్తున్న సంక్షేమ పనుల ఆధారంగానే పార్టీని మరింత ప్రజలు ఆధరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రవికిరణ్, అనుకోటి పున్నంచందర్, బొజ్జ సమ్మయ్యయాదవ్, మహమ్మద్ అంకూష్, దేవన విష్ణువర్దన్‌రెడ్డి సిరబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## వసతులు లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్




ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి పాఠశాలలపై అధికారులు చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. కొన్ని పాఠశాలల్లో రేకుల షెడ్లు, గ్రౌండింగ్ సరిగా లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని వారు ఆవేదన చెందారు. అదే విధంగా విద్యార్థులకు గ్రౌండ్ సౌకర్యం కల్పించాలని, వసతులు కల్పించాలని వారు పేర్కొన్నారు. కొన్ని పాఠశాలల్లో ఇరుకు గదులు ఉండటం, ఫ్యాన్‌లు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. రేకుల షెడ్లలో ఉన్న పాఠశాలలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని లేనట్లయితే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బైరేష్, బాలు, రాంప్రసాద్, స్వామి, రవి తేజ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఆధార్ సెంటర్ లేక అవస్థలు




ఆత్మకూరు.ఫిబ్రవరి ప్రభతవార్త : అధార్ సెంటర్ లేక ఆత్మకూరు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గత్యంతరం లేక ఇతర మండలాలకు,గ్రామాలనకు వెళ్లి అధార్ కార్డులో మార్పులు చేర్పులు చేసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు పొందాలన్న ఇతర గుర్తింపు పత్రాలు తీసుకోవాలన్నా ప్రస్తుతం ఆధార్ కార్డు తప్పనిసరి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారటీ పథకాలకు ఆధార్ కార్డు కీలకం.ప్రభుత్వ నుంచి ఎలాంటి లబ్ధిపొందలన్న ఆధార్ తప్పనిసరి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంకు ఆధారు కార్డు అవసరం.కార్డులో పోటో నవీకరించుకోవాలన్న, కొత్త కార్డు తీసుకోవాలన్న,ఫోన్ నంబర్ ఆధార్ కార్డుకు అనుసధానం చేయాలన్న మండల కేంద్ర వాసులు ఇబ్బందులు పడుతున్నారు.అధార్ సెంటర్‌కు పోవాలటే ప్రత్యేకంగా రోజువారి పనులు మానేసి ఇతర మండలాలకు,వెళ్లాల్సి న పరిస్థి ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారు.మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేస్తే జాతీయ రహదారి గుండా వెళ్లేవారికి, వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయలకు వచ్చే అన్ని గ్రామాల ప్రజలకు అందుబాటులోకి వస్తుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**ఇబ్బందులు పడుతున్నాం నాగెల్లి రాజు. ఆత్మకూరు గ్రామం**

మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.ప్రభుత్వం అందించే ప్రతి పథకానికి ఆధార్ కార్డును తప్పనిసరిగా అడుగుతున్నారు.దీంతో ఆధార్ కార్డు నవికరించుకోవాన్న నంబర్ అనుసధానం చేసుకోవాలన్న ఇతర గ్రామాలకు మండలాకు వెళ్లాల్సి వస్తోంది.

## గీత కార్మికుడి కుటుంబానికి రూ. 25 వేలు చెక్ అందజేత

ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : మండలంలోని పత్తిపల్లి గ్రామానికి చెందిన బుర్ర ఐలయ్య గౌడ్ గత నెల 31 న ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందింది. విషయం తెలుసుకున్న కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గెండెబోయిన రవి గౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో టాడి కార్పోరేషన్ అధికారులకు దరఖాస్తు చేయగా మంగళవారం రూ. 25 వేలు చెక్కును బీసీడీఓ లక్ష్మణ్ కల్లు గీత కార్మిక సంఘం తో కలిసి అందజేశారు.




## టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్లు అందచేత



బచ్చన్నపేట, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరీక్ష కిట్లను అందచేసినట్లు బీఆర్ఎస్ నాయకులు ఇర్రి రమణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని 12ఉన్నత పాఠశాలలోని 351మంది టెన్త్ విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, బొడిగం చంద్రారెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడినడ, చల్లా శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి, మల్లారెడ్డి, తిరుమల్‌రెడ్డి, నరేందర్, ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు




దేవరుప్పుల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : దేవరుప్పుల మండల పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ చెన్నకేశవులును మంగళవారం కాంగ్రెస్‌నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎస్ఐ చెన్నకేశవులును శాలువాతో సన్మానించి అంబేద్కర్ చిత్రపటం కలిగిన వాచ్‌ను బహుమతిగా అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుమల నాగరాజు, మండల సీనియర్ నాయకులు గుగులోతు నరేందర్, గుగులోతు రాజేందర్‌రెడ్డి, రెడ్డిరాజుల రమేష్, గుగులోతు భాస్కర్, మాలోతు చందర్, గాదరి రమేష్, బానోతు రాజన్న, ధరావత్ భాస్కర్, రతన్, దేవర వీరస్వామి, ధరావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల నాసికరం పనులు

### కట్టిన కొన్ని రోజులకే గదుల్లో కుంగడం,పగుళ్లు

నడికూడ,ప్రభాతవార్త: నడికూడ మండల పరిధిలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలు కాంట్రాక్టర్‌ల నాసిరకపు పనులతో కట్టిన కొద్ది రోజులకే గదులలో కుంగడం,పగుళ్ల ఏర్పడడం పలు విమర్శలకు తావిస్తుంది.పనులను పర్యవేక్షించాల్సిన అధికారులు కాంట్రాక్టర్‌ల పర్సంటేజీలకు అలవాటుపడి పట్టించుకోకపోవడంతో చేసిన పనుల్లో నాణ్యత లోపించిందని పలు ఆరోపణలు వినపడుతున్నాయి.నడికూడ మండలంలోని ఓ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం,మహిళా భవనం నిర్మాణంలో నాణ్యత లోపించిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.పది కాలాల పాటు మన్నికతో ఉండాల్సిన గ్రామపంచాయతీ భవనాలు కట్టిన కొన్ని నెలలు గడవక ముందే పగుళ్ల ఏర్పడుతున్నాయని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకంగా నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. నడికూడ మండలంలోని గ్రామాల్లో కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు లేకపోవడం,మరి కొన్ని గ్రామాల్లో శిదిలావస్థలో ఉండడంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మండలంలోని 9 గ్రామపంచాయతీలకు నూతన భవనాలు మంజూరు చేయడం జరిగింది.కొన్ని గ్రామాల్లో పనులు మొదలుపెట్టగా మరి కొన్ని గ్రామాల్లో భవనాలు ఇంకా కట్టలేదు.కట్టిన వాటిలో కొన్ని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే కాంట్రాక్టులు చేపట్టినట్లుగా తెలిసింది. అలాగే మహిళల అభివృద్ధికి సమావేశాల ఏర్పాటు కోసం గ్రామపంచాయతీ భవనాలతో పాటు పలు గ్రామాల్లో మహిళా భవనాలను మంజూరు చేసి నిర్మాణాలు చేయడం జరిగింది.అదే విదంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నూతనంగా చేపడుతున్న పాఠశాల భవనాలు కూడా కట్టడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో అధికార పార్టీ అండతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులే కాంట్రాక్టులు చేజిక్కుచ్చుకొని నిర్మాణాలు చేపట్టగా నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే ఆరోపణలు వినపడుతున్నాయి.నూతనంగా మంజూరయిన గ్రామపంచాయతీ భవనాలు పలు గ్రామాల్లో హడావుడిగా పూర్తి చేసి ప్రారంభించారు.నాణ్యత ప్రమాణాలు పట్టించుకోకుండా పూర్తి చేసినట్టుగా గ్రామాల్లో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఉన్నతాదికారులు పట్టించుకొని చేసిన పనులను పరిశీలించి సంబందిత కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని పలువరు కోరుతున్నారు.





## మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన పెద్ది

దేవరుప్పుల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలం రామరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఉప్పునూతల సోమనర్సయ్య తల్లి ఉప్పునూతల యేశమ్మ అనారోగ్యంతో సోమవారం మరణించగా విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్దికృష్ణమూర్తిగౌడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. ఈకార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు పురుషోత్తం, కృష్ణ, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల సురేష్, మాజీ సర్పంచ్ బోయిని లింగయ్య, ఉప్పునూతల సురేష్, సీనియర్ నాయకులు ఉప్పునూతల అయోధ్య, దాసగాని తుకారాం, దాసగాని రాజు, వీరస్వామి, బోయిని రాజు, పల్లపు రవి, రాసాల మల్లయ్య, ఫత్తేపురపు శేఖర్, చింత నిఖిల్ పాల్గొన్నారు.




# విజ్ఞాన శాస్త్రంలో విశ్వ గురువుగా భారత్

## నేడు జాతీయ సైన్స్ డే... సైన్స్ డేపై ప్రత్యేక కథనం...

## ప్రభాతవార్తతో..ఓదెల చంద్రమౌళి, సైన్స్ ఉపాధ్యాయుడు ముఖాముఖి









**నల్లబెల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ డే ఫిబ్రవరి 28 సందర్భంగా సైన్స్ పట్ల ప్రతి వ్యక్తికి అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రముఖ సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళితో ప్రభాతవార్త ముఖాముఖి.ఈ భూమి మీద ప్రతి సమస్యకు సమాధానం సైన్స్,అదేవిధంగా ప్రతి సమస్యకు కారణం సైతం సైన్స్.

**సమస్యకు పరిష్కారాన్ని చూపేదే సైన్స్!**

**ప్రపంచానికి విజ్ఞానాన్ని నేర్పిన విశ్వ గురువుగా భారత్!**

**మన భారతీయ సంస్కృతి సాంప్రదాయం,విజ్ఞానమా!...అజ్ఞానమా!**

**ఈ భూమిపైన జీవజాలం అంతరించిపోనుందా!**

**మనిషి ఆయుష్షు 300 సంవత్సరాలకు పెరిగేనా!**

**ఫిబ్రవరి 28 సైన్స్ డే సందర్భంగా మనం ఈ విషయాలను గూర్చి చర్చిద్దాం.**

సైన్స్ లేకుండా నాగరికత లేదు,నాగరికత అనేది సైన్స్ పైనే ఆధారపడి ఉంటుంది.సైన్స్ అనేది ఒక క్రమ పద్ధతి ప్రకారం మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశీలించడం.ప్రయోగాలు చేయడము అన్వేషించడం,జీవన విధానాలను మారుతున్న కాలానికి అనుగుణంగా మార్చడం.సైన్స్ అనేది కేవలం ఒక కొత్త పరికరాన్ని కనిపెట్టడం మాత్రమే కాదు.సైన్స్ అనేది ఒక అన్వేషణ,పరిశీలన,తెలుసుకోవాలని తపన.

### ప్రపంచానికి జ్ఞానం నేర్పిన భారత్...



పురాతన కాలం నుండి భారతదేశం సైన్స్‌కు చేసినటువంటి సేవ అనన్య సామాన్యమైనటువంటిది.అన్ని రంగాలలో భారతీయులు ఎంతో విజ్ఞానాన్ని ప్రదర్శించారు.ఖగోళ శాస్త్రంలో గణిత శాస్త్రంలో,వైద్యశాస్త్రం, లోహ శాస్త్రంలో, గృహ నిర్మాణ శాస్త్రంలో, ఇలా ప్రతి రంగంలో భారతీయులు అగ్రగన్యులుగా ఉన్నారు.గణిత శాస్త్రంలో మన భారతీయులే దశాంశమానమును కనుగొనడంతో పాటు సున్నాను కనుగొన్నది,అదేవిధంగా బీజగణితము త్రికోణమితి ఇలా ఎన్నో రంగాలలో మన వాళ్లు ఎనలేని సేవలు చేశారు.ఖగోళ శాస్త్రంలో మన భారతీయులు ఖగోళ వస్తువులు సూర్య చంద్ర గమనాలను అనుసరించి సూర్య సిద్ధాంతం ప్రకారం సూర్యగ్రహణ చంద్రగ్రహణ సమయాలను లెక్కబెట్టడం,రోజుకు ఎన్ని గంటలు లెక్కబెట్టడం ఇలా ఎన్నో విషయాలను సూర్య సిద్ధాంతం ద్వారా వివరించారు.అలాగే వైద్యశాస్త్రంలో మహానుభావులైన చరకుడు, సుశ్రుతుడు, మనిషికి వచ్చేటువంటి సకల వ్యాధులను ప్రకృతి వైద్యం ఆధారంగా నయం చేయగలిగే వారు,అలాగే ప్రతి వ్యాధికి సరైన వైద్య చికిత్స కోసం వారు,సుశ్రుత సంహిత,చరక సంహిత, గ్రంథాలను ప్రపంచానికి అందించారు. అందులో అన్ని రకాల ఔషదాల పనితీరును వివరించారు.లోహ శాస్త్రంలో నాగార్జునడు అందించినటువంటి సేవలు చాలా గొప్పది. తుప్పు పట్టనటువంటి ఇనుమును తయారు చేయడంలో భారతీయులు గొప్పవారు,మనదేశంలోనే కాదు వివిధ దేశాలకు కూడా మంచి నాణ్యమైన ఉక్కును అందించారు.ఇలాంటి ఇనుముతో ఎన్నో రకాల కట్టడాలు ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయంటే అది మన భారతీయుల యొక్క గొప్పతనం.అద్భుతమైన కట్టడాలు భారత్‌లోనే ప్రధానంగా చూస్తాము.భారతీయులు హరప్ప, సింధు నాగరికత నుండి అజంతా ఎల్లోరా శిల్పాల వరకు అలాగే దక్షిణ భారత దేశంలో నిర్మించినటువంటి ఎన్నో గుడి గోపురాలు మన భారతీయ అద్భుతమైనటువంటి శిల్పకళకు నిదర్శనం.వీటిని బట్టి ప్రపంచంలోనే భారతదేశం విశ్వ విజేతగా ఉండేది అని అర్థమవుతుంది.అందుకే విశ్వగురువు భారత్.సైన్స్ దినోత్సం సందర్భంగా సైన్స్ ప్రాముఖ్యతను,ప్రగతిని అందరికీ తెలియజేయాలని ఉద్దేశంతోనే ఈ సైన్స్‌డేను ప్రతి సంవత్సరం జరుపుకుంటూ ఉంటాం.ముఖ్యంగా సైన్స్‌డేను ఫిబ్రవరి 28వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుకోవడానికి గల కారణం,ఇదే రోజు సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ గౌరవార్థము ఈ సైన్స్‌డేను జరుపుకుంటూ ఉంటాం.సైన్స్‌లో మొట్టమొదటిసారిగా ఆసియా ఖండం నుండే నోబెల్ ప్రైజ్ తీసుకున్నటువంటి మొట్టమొదటి వ్యక్తి మన భారతీయుడు సర్ సివి రామన్.ఇంతటి గొప్ప ఆవిష్కరణకు గుర్తుగా మనం మన దేశంలో ప్రతి ఫిబ్రవరి 28న ఈ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటాం.ఈ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్‌లో జరిగినటువంటి ప్రగతిని సైన్స్‌లో వస్తునటువంటి సమూల మార్పులను తెలియజేస్తూ మానవ జీవనానికి కావలసినటువంటి సులభ పద్ధతులను వివరిస్తూ జీవించడానికి కావలసినటువంటి అనుకూల వాతావరణాన్ని తయారు చేయడమే సైన్స్ యొక్క ముఖ్య ఉద్దేశం.భారత్ సైన్స్‌కు విశ్వగురువుగా పేరుగాంచింది.

### మన భారతీయ సంస్కృతి విజ్ఞానమా అజ్ఞానమా..!

మన భారతీయులు పురాతన కాలం నుండి సైన్సుకు ఎనలేని సేవలు అందించారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.భారతీయ సంస్కృతి సంప్రదాయాలు అన్ని సైన్స్ ప్రకారమే రూపొందించబడ్డాయి.ప్రపంచంలోని విజ్ఞానానికి భారతీయ మేదస్సు పెట్టింది పేరు.ప్రపంచానికి విజ్ఞానాన్ని నేర్పినటువంటి దేశం భారతదేశం.భరత భూమి ఒక విజ్ఞాన గని.భారతీయులు గొప్ప జ్ఞానులు మన మేధావులు పురాతన కాలంలోనే భారతదేశంలో అధునాతన ప్రయోగశాలను ఏర్పరచుకున్నారు.అందుకే ప్రపంచంలోనే మొట్టమొదటి అభివృద్ధి చెందిన నాగరికత మన నాగరికత.ప్రపంచంలో కనీసం బట్టలు తయారు చేయడం తెలియని కాలంలో మన భారతీయులు అగ్గిపెట్టెలో పట్టే చీరలు తయారు చేశారంటే మనవాళ్ళ గొప్పతనం ఎలాంటిదో తెలుసుకోవచ్చు మన భారతీయులు ప్రపంచానికి అందించిన విజ్ఞానం ఎంతో గొప్పది.



### ప్రతి పండగ ప్రపంచ అభివృద్ధి కోసమే ప్రతి ఆచారం పర్యావరణహితం కోసమే....

అందులో కొన్ని ఉదాహరణలు మన పండుగలు పర్యావరణంను కాపాడే విధంగా రూపొందించబడ్డాయి.మొదటగా ఉగాది ఈ పండుగ రోజున మనం పచ్చడిని తయారు చేసుకుంటాం.ఇందులో ఏడు రకాల రుచులను కలుపుతారు.ఇందులో కలిపేటువంటి ప్రతి పదార్థము ఆ కాలంలో వచ్చేటువంటి వ్యాధులను నయం చేయడానికి ఉపయోగపడేది.ఈ విధంగా పచ్చడిని 15 రోజులు ప్రతి రోజు తీసుకుంటే మనిషి యొక్క ఆరోగ్య వ్యవస్థ వ్యాధి నిరోధక శక్తి ఎంతో మెరుగుపడుతుంది.వినాయక చవితి ఈ పండుగ మనిషికి పర్యావరణానికి ఉన్నటువంటి సంబంధాన్ని తెలుపుతుంది.ఈ పండుగలో ఉపయోగించే ఇరవై ఒక్క రకాల ఆకులను మనిషికి పరిచయం చేస్తుంది.ప్రతి ఆకు మనిషికి వచ్చేటువంటి ఎన్నో రోగాలను నయం చేస్తుంది కనుక ఆ రోజే మన మేధావులు వీటి యొక్క పరిచయం మనకు అందించారు.ఇలా మన పండుగలు వెనుక ఎంతో సైన్స్ దాగి ఉంది అందుకే భారతదేశమే ప్రపంచానికి జగద్గురు.

### ఈ భూమి పైన జీవజాలం కనుమరుగబోతుందా..!

సైన్స్ ఎంత అభివృద్ధి చెందితే సమస్యలు అన్ని ఎక్కువగా తయారవుతున్నాయి.దానికి తోడు చివరకు భూమిని కూడా అంతం చేసే అంత అభివృద్ధి జరుగుతోంది.ఈ రోజు మనం ఎన్నో సమస్యలతో బాధపడుతున్నాం.అందులో కొన్ని కాలుష్యం,రసాయనాల వాడకం,భూ వనరులను విరివిగా ఉపయోగించడంతో కొత్త కొత్త రోగాలను కొని తెచ్చుకుంటున్నాం.అమెరికా జపాన్ పైన రెండో ప్రపంచ యుద్ధంలో లిటిల్ బాయ్, ఫ్యాట్ బాయ్ అనే రెండు బాంబులను విసిరింది.ఇది ప్రపంచంలో పెద్ద ప్రమాదం లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు.లక్షల మంది సకల సమస్యలతో బాధపడుతున్నారు.ఇప్పటికీ అక్కడ భూమి వ్యవసాయానికి పనికిరానటువంటి భూమిగా మిగిలిపోయింది.ఇది కేవలం సైన్స్‌లో ప్రగతితోనే సాధ్యమైంది.ఇలా భూమి పైన జీవజాలం అంతా నశించిపోయే రోజు దగ్గరలోనే ఉంది.అందుకే ఈ మోడరన్ టెక్నాలజీతోనే త్వరలో భూమి కూడా చనిపోబోతుంది.నిజమే భూమి చనిపోతుంది కారణాలు సైన్స్ ప్రకారం ఎన్నో ఉన్నాయి.ఒకటి ఉష్ణోగ్రత పెరగడం.రెండు డిగ్రీ సెంటీగ్రేడ్ పెరిగితే భూమి అంతం తప్పదు అంటుంది సైన్స్.అవును నిజమే భూగ్రహం మీద 70శాతం నీళ్లు 30శాతం భూమి ఉంది.ఆ 30శాతం కూడా భూమి చాలా వరకు మంచుతో కప్పబడి ఉంది.భూమి ఉష్ణోగ్రత క్రమేపి పెరగటం వల్ల ఈ మంచు ఖండాలు కరిగి సముద్ర మట్టం పెరుగుతుంది.ప్రస్తుతం కాస్త ఎక్కువగానే జరుగుతుంది.రోజురోజుకు ఆ సముద్రమట్టం అనేది పెరుగుతూ వస్తుంది.అందుకే కొన్ని దీవులు ప్రస్తుతం సముద్ర గర్భంలో మునిగిపోతూనే ఉన్నాయి.ఇది ఇలానే కొనసాగితే అతి తొందరలో ఉన్న భూమి మొత్తం సముద్రంలో మునిగిపోక తప్పదు.దీనికి కారణం గ్రీన్ హౌస్ వాయువులు,కాలుష్యం.ఇది టెక్నాలజీ పెరగడం వల్ల విపరీతమైన కాలుష్యాన్ని మానవుడు పెంచి పోషిస్తున్నారు.అందుకే కాలుష్యాన్ని కాస్త ఆపుదాం భూమిని కాస్త కొన్ని రోజులు బ్రతకనిద్దాం.

### పంట భూమి మాయం..

నిజమే మీకు తెలుసా రానున్న 20 సంవ్సరాల తర్వాత మనం పంటలు పండించే భూమిలో ఇక పంటలు పండవు కారణం మనం వాడుతున్న విచక్షణ రహితమైన రసాయనాలు వీటి కారణంగా భూమిలోని సారమంతా పీల్చి భూమి నిరుపయోగమైన భూమిగా మారిపోతుంది.భూమిని మనం రక్షిస్తే మనల్ని భూమి రక్షిస్తుంది.సహజ ఎరువులతో పంటలు పండించి ఈ భూమి సారాన్ని కాపాడుకుందాం.ఇంకా ఎన్నెన్నో కారణాలు,ఆహార గొలుసు నాశనం అవ్వటం ఉల్కలు ఉల్కా పాతం భూమ్మీద పడటం,బ్లాక్ హోల్ భూమికి దగ్గరగా రావటం వల్ల ఇలా ఎన్నో కారణాలతో భూమి చనిపోతుంది.

### మనిషి ఆయుష్షు 300 సంవత్సరాలు పైగా ఉండబోతుందా!

ప్రపంచం యొక్క స్థితిగతులను నేటి సైన్సు మార్చివేసింది.ఆధునిక మానవుడు శ్రమను తగ్గించి మెదడుతో పనిచేయడం ప్రారంభించాడు.మారుతున్న టెక్నాలజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి ఎన్నో సమస్యలకు సమాధానాలు కనుక్కుంటున్నాడు.మనిషి చేయలేని పనిని ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్ ద్వారా చేయగలుగుతున్నారు. అదేవిధంగా రోబోలు నేడు మనిషి జీవితంలో భాగం కాబోతున్నాయి. ఇలా అన్ని రంగాలలో అభివృద్ధి అనేది తారా స్థాయికి చేరుకుంటుంది. ఇదే సమయంలో శాస్త్రవేత్తలు మనిషి యొక్క వయస్సును కూడా 300 సంవత్సరాల పైగా పెంచవచ్చు అని అభిప్రాయపడుతున్నారు.కారణం మెడిసిన్‌లో వచ్చేటువంటి అభివృద్ధి,క్రీస్తుకు పూర్వం మన పూర్వీకుల వయస్సు 100 నుండి 150 సంవత్సరాలపై మాటే నట

### చేయి చేయి కలుపుదాం సైన్స్‌తో ఈ భూమిని బతికిద్దాం..

భావి భారత పౌరులు కాబోయే శాస్త్రవేత్తలు సైన్స్ ప్రకారం ఆలోచించండి.ఈ ప్రపంచాన్ని నడిపించే మంత్ర శక్తి ఏదీ లేదు,అన్ని విషయాలు సైన్స్ ప్రకారమే జరుగుతాయి.సైన్స్ కొన్ని విషయాలను ఈ రోజు కనుక్కొకపోవచ్చు కానీ ఏదో ఒక రోజు నిరూపించబోతుంది.ఆలోచించండి సైన్స్ ప్రకారమే నడవండి.సైన్స్ ప్రకారమే చేయండి,మీ సైన్స్ నాలెడ్జితో ప్రపంచ శ్రేయస్సుకు బంగారు బాటలు వేయండి.అంతేకానీ ప్రపంచాన్ని వినాశనం చేయకండి కేవలం ఒకే ఒక ఆయుధం భూమిని బాగు చేయాలన్న భూమిని నాశనం చేయాలన్న సైన్స్ ఒక్కటే.సైన్స్‌ను సక్రమంగా ఉపయోగించండి భూమిని మరికొన్ని సంవత్సరాలు బ్రతికించండి.పర్యావరణాన్ని పరిరక్షించండి.ప్రతి వ్యక్తి బాధ్యతగా పర్యావరణ రక్షణ కోసం ముందుకు సాగాలని సైన్స్ ఉపాధ్యాయుడు ఓదెల చంద్రమౌళి కోరారు.

# గ్యాస్ సబ్సిడి, విద్యుత్ పథకాలు అమలు

మహబూబాబాద్,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త)

గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీల మేరకు మంగళవారం గ్యాస్ సబ్సిడి, విద్యుత్ పథకాలను అమలు చేసినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ తెలిపారు. హైద్రాబాద్‌లోని చేవెళ్ల‌లో సభ కాంగ్రెస్ పార్టీ రెండు గ్యారెంటీల అమలు సంద ర్భంగా నిర్వహించిన ముఖ్యమంత్రి సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. హైద్రాబాద్ నుండి ఫోన్‌లో ద్వారా మాట్లాడుతూ ఇచ్చిన మాటమీద నిలబడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ రెండు గ్యారెంటిలతో మొత్తంగా నాలుగు గ్యారెంటీలు అమలు చేశామని పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలు చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్‌పార్టీ అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఈ పథకాలు



అందేలా అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయా లన్నారు. కాంగ్రెస్ ప్రజల పార్టీ అని నిత్యం ప్రజా సమస్య లపైనే దృష్టిపెడు తుందని అన్నారు. రాబోయే రోజుల్లో మిగిలిన రెండు గ్యారెంటిలను కూడా అమలు చేస్తా మన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషిచేస్తామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆధ రించాలని తద్వారా నియోజక వర్గంలో మరింత అభివృద్ధి జరుగు తుందన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆహర్నిశలు కృషిచే స్తామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో రైతుకు ఎంతో మేలు

మరిపెడ,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త)



ఆయిల్‌ఫామ్ సాగుతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో రైతు కేశబోయిన రవి ఆయిల్‌ఫామ్ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం వస్తుందన్నారు. రవాణా ఖర్చులతో పాటు క్రిమిసంహారక మందుల ఖర్చులు తగ్గుతాయన్నారు. ప్రతి ఒక్క రైతు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని యాజమాన్య పద్ధతులతో వ్యవసాయం చేసినట్లైతే అధిక దిగుబడి వస్తుందన్నారు. ఈ పరిశీలనలో డోర్నకల్ నియోజకవర్గ ఉద్యానవనశాఖ అధికారి అనిత, భవాని ప్రసాద్, ప్రసాద్‌బాబు, నాగేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ విద్యార్థులు పదిఫలితాల్లో సత్తా చాటాలి

జనగామ టౌన్, ఫిబ్రవరి27 (ప్రభాతవార్త) :

విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటాలని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య అన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వితరణ చేసిన పరీక్షా సామాగ్రిని జిల్లాకేంద్రంలోని పలుపాఠశాలల్లో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య బీఆర్ఎస్ నాయకులతో కలిసి జనగామ పట్టణంలోని ఏబీవీ హైస్కూల్, ప్రెస్టన్ ఇన్‌స్టిట్యూట్, జడ్పీహెచ్ఎస్(బి), జనగామ ప్రభుత్వ పాఠశాల, జడ్పీఎస్ఎస్(జి) జనగామ పాఠశాల లోని 179మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు, పెన్నులు, జామెంట్రీ బాక్స్, పెన్సిళ్లు, హాల్ టికెట్ కవర్లు విద్యార్థులకు పంపిణీ చేశారు. అనం తరం చైర్‌పర్సన్ మాట్లా డుతూ ప్రతీ విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి ఉజ్వలమైన భవిష్యత్‌కోసం బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రతీ విద్యార్థి తల్లిదండ్రులు తమతమ విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకు నేందుకు ప్రోత్సహించా లని అన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా ప్రతీక్షణం వారిపై ఓ కన్నేసి ఉంచా లని అన్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులను టీవీలకు ఫోన్లకు సినిమాలకు విందులకు వినోదాలకు



దూరంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జి.ప్రేమలతారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి రాజేందర్, బీఆర్ఎస్ నాయకులు రావెల రవి, అనిత, నీల రామనోహర్, నాగరాజు, తిప్పారపు విజయ్, శివ, చిరంజీవి, రాజు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

మరిపెడ,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త)



నేడు మరిపెడ ఎంపిడివో కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న సద్గురు సంత్ సేవా లాల్ మహరాజ్ జయంతి ఉత్సవాన్ని గిరిజనులతో పాటు కులాలకు అతీతంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, విద్యా వంతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయా లని కోరారు. మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహరాజ్ 285వ ఉత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేసిన సంత్‌సేవాలాల్ సేవలను గిరిజనులు ఎన్నటికి మరచిపోరన్నారు. ఆయన వెంట కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, నాయకులు అఫ్జల్, కాలం రవీందర్‌రెడ్డి, ఎండి. తాజుద్దీన్, ఎండి అజీజ్, సాయి, ఐలమల్లు, రవి, సురేష్, షానవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

### ఎమ్మెల్యే రామచంద్రునాయక్

నర్సింహులపేట,ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)

డోర్నకల్ నియోజకవర్గాన్ని అదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చు తుందన్నారు. నియోజకవర్గాన్ని సంక్షేమం,అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామన్నారు.రాబోవు ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలువుకోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రేస్ పార్టీలో చేరికలు :**

మండలంలోని ఉమ్మడి ముంగిమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని లాలి



తండాకు చెందిన బాబురావు ఆధ్వర్యంలో సుమారు 50మంది బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రేస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ శ్రీనివాస్, ఈఓపిఆర్‌డి సోంమ్లా నాయక్,మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, ఎస్టీసెల్ అధ్యక్షులు దసురు నాయక్,నాయకులు రఫీ, సీతారాములు, రామకృష్ణ, వెంకట్‌రెడ్డి,సోమిరెడ్డి,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఏజీపీగా రాధా సందీప్తిరెడ్డి

ప్రభాతవార్త, వరంగల్ :

హైదరాబాద్ హైకోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్(ఏజీపీ)గా హనుమకొండ సుబేదారికి చెందిన కట్టా రాధా సందీప్తిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం జీవో విడుదల చేసింది. ఈ పదవిలో ఆమె మూడు సంవత్సరాల పాటు ఉంటారు. బీటెక్ పూర్తి చేసిన సందీప్తిరెడ్డి ఎల్ఎల్ఎం క్రిమినల్ లాలో ఆమె గోల్డ్ మెడల్ సాధించింది.



# మానసిక ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలు రాయాలి

### ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సత్యనారాయణ

గూడూరు, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త)

ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిళ్లకు లోను కాకుండా పరీక్షలకు హాజరు కావాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి సమ్మెట సత్యనారాయణ కోరారు. ఆయన మంగళవారం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఈనెల 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాలకు చెందిన జూనియర్ కళాశాలల నుండి ప్రథమ సంవత్సరానికి 4560 మంది, ద్వితయ సంవత్సరానికి 4909 మంది మొత్తం 9469 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఇందులో 2455 మంది వృత్తివిద్యా కళాశాలలకు చెందిన విద్యార్థులు ఉన్నారన్నారు. జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కొరకు 19 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయన్నారు. ఈ పరీక్షా కేంద్రాల్లో 250 మంది ఇన్విజిలేటర్లుగా తమ విధులు నిర్వహిస్తారని, సిట్టింగ్ స్క్వాడ్స్ రెండు, ఫ్లైయింగ్ స్క్వాడ్ ఒకటి పరీక్షా కేంద్రాలను పర్యవేక్షిస్తుందన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, టాయిలెట్ సౌకర్యాలు అందుబాటులో ఉంచామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా కేంద్రంలోకి అనుమతించబోరన్నారు. హాల్ టికెట్స్ అందని విద్యార్థులు ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, విద్యార్థి ఫోటో, సంతకం, సబ్జెక్ట్, గ్రూప్, సెకండ్ లాంగ్వేజ్ మొదలైన వాటిలో తప్పులుంటే తమను సంప్రదించా లన్నారు. హాల్ టికెట్లపైన సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ సంతకం లేకున్నా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. విద్యార్థుల నిర్ధేశించిన సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకొని పరీక్షలు రాయాలని సత్యనారాయణ కోరారు.



**గూడూరు కేంద్రంలో 415 మంది విద్యార్థులు....**

గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులు 415 మంది పరీక్షలకు హాజరు కానున్నట్లు సూపరింటెంట్ సుమన్ తెలిపారు. మండలంలోని దామరవంచ గిరిజన గురుకుల కళాశాల, బ్రాహ్మణపల్లి కెజీబీవి కళాశాల, మర్రిమిట్ట జ్యోతిబా పూలే కళాశాలల నుండి ప్రథమ సంవత్సరానికి 228 మంది, ద్వితీయ సంవత్సరానికి 187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవాలని ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు రాయాల్సి ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి తీవ్ర గాయాలు

నడికూడ,(ప్రభతావార్త):

పరకాల హుజురాబాద్ ప్రధాన రహదారిలో నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామ సమీపం వద్ద జరిగిన బైక్,స్కూల్ వ్యాన్ ప్రమాదంలో నడికూడ మండల కేంద్రానికి చెందిన బియ్యాల ప్రశాంత్ అనే యువకుడికి తీవ్ర గాయాలై హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు.స్థానికులు,గ్రామస్తుల వివరాల ప్రకారం ప్రశాంత్ హుజురాబాద్ వైపుకు వెళ్తున్న క్రమంలో స్కూల్ వ్యాన్‌కు వెనకాల ఢీకొనడంతో తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమంగా ఉండడంతో వెంటనే హాస్పటల్‌కు తరలించారు.ప్రస్తుతం హన్మకొండలోని ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు.

# సామాన్యుడు కేంద్రంగా పరిశోధనలు జరగాలి

**-కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్**

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*
సామాన్యుడు కేంద్రంగా పరిశోధనలు జరగాలి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్‌లో కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల, ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ వరంగల్ బ్రాంచ్ సంయుక్తంగా ఈనెల 27,28 (మంగళ, బుధ)తేదీలల్లో విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డీన్ ఆచార్య పి.అమరావేణి అధ్యక్షతన రెండురోజుల జాతీయ సదస్సును నిర్వహిస్తున్న సెమినార్‌లో బోధనా సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షులు ఆచార్య వి.అప్పారావు మాట్లాడుతూ 1991 తరువాత దేశంలో విస్తృత మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు చాలా ఉన్నాయన్నారు. ఇండియన్ అకౌంటింగ్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి ఆచార్య సంజయ్ భియాని దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడుతూ సెమినార్‌లలో వచ్చే పత్రాల ద్వారా విధాన నిర్ణయాలు సులభం కావాలన్నారు. 2047లోగా భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో ఉండాలన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ ఐసీఎస్ఎస్ఆర్ గౌరవ సంచాలకులు ఆచార్య



బి.సుధాకర్‌రెడ్డి, సెమినార్ సభ అధ్యక్షురాలు ఆచర్యా పి.అమరావేణి, డైరెక్టర్ ఆచార్య రాజేందర్ కట్ల మాట్లాడారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహాచారి, ఆచార్య పి.వరలక్ష్మి, ఆచార్య కె.రాజిరెడ్డి, కె.ఓంప్రకాష్, చింతకిందిరాజేశం, కళాశాల సహాయ రిజిస్ట్రార్ డా.పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యానికి ఇతర శాస్త్రాలతో అవినాభావ సంబంధం ఉండాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*
సాహిత్యానికి ఇతర శాస్త్రాలతో అవినాభావ సంబంధం ఉండాలి అని కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ తెలుగు విభాగ అధిపతి ఆచార్య బన్న ఐలయ్య అధ్యక్షతన మంగళవారం విశ్వవిద్యాలయ సెనెట్ హాల్‌లో నిర్వహించిన రెండురోజుల జాతీయ సదస్సు కేయూ తెలుగు ఆచార్యులు సాహిత్యసేవలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్ఫూర్తి ప్రధాతలు విశ్వ విద్యాలయ పూర్వపు ఆచార్యులు అని కొనియాడారు. మొదటి తరం అధ్యాపకుల విద్యాసేవల పునాదులపై కేయూ నిలబడిందన్నారు. ఆ గురు పరంపరను



కొనసాగించాలని అన్నారు. కానీ నేటి విద్యార్థి అధ్యాపకుని మధ్య అంతరం పెరుగుతుందని వాపోయారు. వృత్తిపట్ల గౌరవం ఉన్నప్పుడు మంచి ఫలితాలు వస్తాయన అన్నారు. సాహిత్యంతో సమాజ పోకడలు తెలుస్తాయని అన్నారు. క్లాస్‌రూమ్ చచ్చుబడితే సమాజం చచ్చుబడుతుందన్నారు. విద్యార్థులు ఇతర విషయాలపై ఆసక్తి కలిగి ఉండటం మన చరిత్రపై అవగాహన లేకపోవడం శోచనీయం అన్నారు. విమర్శిని పరిశోధన పత్రికను రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి, ఆచార్య ఆర్.మల్లికార్జునరెడ్డి, శాతవాహన విశ్వవిద్యాలయ పూర్వపు వైస్‌ఛాన్సలర్ ఆచార్య మహమ్మద్ ఇక్బాల్ అలీ, తెలుగు అకాడమీ పూర్వపు సంచాలకులు ఆచార్య కొంకా యాదగిరి, విశ్రాంత తెలుగు ఆచార్యులు ఆచార్య కాత్యాయనీ విద్మహే, డా.గంగుకిషన్‌ప్రసాద్, ఇతరులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆరుసెషన్‌లలో 35పత్రాల సమర్పణ జరిగినట్లు ఆచార్య బన్న ఐలయ్య తెలెఇపారు. కార్యక్రమంలో పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయసంకల్ప యాత్ర
# విజయవంతం చేయాలి

**-నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం**

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మార్చి 1వ తేదీన జరిగే విజయసంకల్ప యాత్ర గురించి యాత్ర ప్రముఖ్ మార్టిన్ లూథర్ అధ్యక్షతన నిర్వహించిన విజయసంకల్ప సభ సన్నాహక సమావేశంలో వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు గంట రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసంకల్ప యాత్ర విజయవంతం చేయాలని తూర్పు నియోజకవర్గం జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులతో విస్తృతంగా చర్చించి గంట రవికుమార్ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రబారి డాక్టర్ మురళీధర్‌గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, కుసుమ సతీష్, రత్నం, సతీష్‌షా, మాజీ మేయర్ డా.రాజేశ్వర్‌రావు, ఉపాధ్యక్షులు కనుకుంట్లా రంజిత్, పిట్టల కిరణ్, సిద్దం



నరేష్, కృష్ణకిషోర్, ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, గాడిపెల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్‌గుప్తా, అధికార ప్రతినిధి తాబేటి వెంకట్‌గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసి రాజు, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేశ్, యువమోర్చ జిల్లా అధ్యక్షులు భరత్‌వీర్, బీజేపీ నాయులు సముద్రాల పరమేశ్వర్, వన్నాల వెంకటరమణ, పలుమోర్చ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, సీనియర్ నాయకులు, బీజేపీ డివిజన్ అధ్యక్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*
కేయూ పార్ట్‌టైం అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలని రెండవ రోజు యూనివర్శిటి పరిపాలన భవనం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. పార్ట్‌టైం అధ్యాపకుల డిమాండ్లు అర్హత కలిగిన పార్ట్‌టైం అధ్యాపకులను కాంట్రాక్టర్ అధ్యాపకులుగా క్రమబద్ధీకరించాలని,పార్ట్‌టైం అధ్యాపకుల పీరియడ్ రెమ్యునరేషన్ రూ.700 నుంచి రూ.1000 పెంచాలని ధర్నా నిర్వహించారు. గత పదిహేను సంవత్సరాలుగా ప్రతినెలా జీతంలేకున్నా ఉన్నత విద్యను బోధిస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషిచేస్తున్న పార్ట్‌టైం అధ్యాపకుల పట్ల నిర్లక్ష్యం వహించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా విశ్వవిద్యాలయ అధికారులు, ప్రభుత్వం స్పందించి తమ సమస్యలపట్ల సానుకూలంగా స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో పార్ట్‌టైం అధ్యాపకుల అధ్యక్షుడు డాక్టర్ వై.రాంబాబు, డాక్టర్ దేవోజినాయక్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరేందర్ నాయక్, డాక్టర్ మాధవి, డాక్టర్ భాగ్యమ్మ, డాక్టర్ నవీన్, డాక్టర్ మౌనిక యశోదర సద్గుణ మయూరి నాగరాజు, డా.శేఖర్ పాల్గొన్నారు.



# త్రిపుర గవర్నర్‌ను సన్మానించిన హోమియో డాక్టర్స్

*కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*
ఓరుగల్లు సిటిజన్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ఆత్మీయ పౌరసన్మానం హన్మకొండలోని డి కన్వెన్షన్ హాల్‌లో సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ (ఐఐహెచ్‌పీ) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజిషియన్స్ హన్మకొండ -వరంగల్ కమిటీ శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఐఐహెచ్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆరోగ్యదర్శిని పక్షపత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, ఓరుగల్లు హోమియోపతి మెడికల్ అసోసియేషన్ గౌరవ అద్యక్షులు డాక్టర్ సుధాకర్ రావు, అధ్యక్షులు డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.రాంబాబు, ట్రెజరర్ డాక్టర్ బాసాని శ్రీకాంత్ పాల్గొన్నారు.






# ఆచార్య బియ్యాల జనార్దన్‌రావు వర్ధంతి సందర్భంగా నివాళులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*
పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో ఆదివాసుల ఆత్మబంధువు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ఆచార్య బియ్యాల జనార్దన్‌రావు 22వ వర్ధంతి సందర్భంగా కేయూ జంక్షన్‌లో నివాళులర్పించారు. ప్రొ.జనన్న మాటే తెలంగాణ బాటై తెచ్చుకున్న రాష్ట్రంలో ఆయన ఆశలు ఇంకా మిగిలే ఉన్నా యన్నారు. ఈకార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు డాక్టర్ రాజన్న, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేష్, లంక రాజగోపాల్, మాదాసి రమేష పాల్గొన్నారు.



# వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు

*వరంగల్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :*



వేసవిలో నీటి ఎద్దడి నివారణకు పటిష్ట ప్రణాళికలు చేపడుతున్నట్లు, అలాగే ఇప్పటివరకు పూర్తిచేసిన, కొనసాగుతున్న అభివృద్ధి పనుల నివేదికలను డివిజన్‌ల వారిగా సమర్పించాలని నగరమేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ పాల్గొని పలు పథకాల కింద మే 2021నుంచి బల్దియా వ్యాప్తంగా ఉన్న 66డివిజన్‌లలో చేసిన అభివృద్ధి పనుల నివేదిక, వేసవి పటిష్ట ప్రణాళిక, నాలాల పూడికతీతపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. బల్దియా ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలోపర్యటించి 2023సం,లో 2217లీకేజీలను గుర్తించి 1649లీకేజీలను అరికట్టడం జరిగిందని, నూతనంగా ఉత్పన్నమైన లీకేజీలను అరికట్టాల్సి ఉందని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో బల్దియా ఎస్ఈ ప్రవీణ్‌చంద్ర, ఈఈలు బీఎల్.శ్రీనివాసరావు, రాజయ్య, శ్రీనివాస్, డీఈలు సంతోష్‌బాబు, సారంగం, రవికిరణ్, రవీందర్, ఏఈలు పాల్గొన్నారు.

# న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మొదటి పేజి తరువాయి :**
హనుమకొండలో త్వరలో ప్రారంభం కానున్న న్యూ ఇండియా లిటరసీ కార్యక్రమాన్ని వివిధ ప్రభుత్వం శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం(ఎన్ఐఎల్పి) ప్రారంభంపై సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ మాట్లాడుతూ ఎన్ఐఎల్పి కార్యక్రమంలో భాగంగా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్య ప్రాజెక్టు ఆఫీసర్ తుమ్మ రమేష్‌రెడ్డి, డీఈవో డాక్టర్ అబ్దుల్‌హై, జడ్పిసీఈవో విద్యాలత, అడీషనల్ డీఆర్‌డివో శ్రీనివాసరావు, డీపీవో లక్ష్మిరమాకాంత్, సంక్షేమ అధికారులు రామ్‌రెడ్డి, నిర్మల, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలి : సీఐ మహేందర్‌రెడ్డి



పాలకుర్తి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని పాలకుర్తి సీఐ మహేందర్ సూచించారు. మంగళవారం పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి ఎస్ఐ ఎం.సాయిప్రసన్నకుమార్‌తో కలిసి మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పెట్రోలింగ్‌చేసి రోడ్‌పై ఉన్న దుకాణదారులు, ఆటోడ్రైవర్లు, వీధి వ్యాపారులకు పలుసూచనలు చేశారు. ట్రాఫిక్‌నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, దుకాణాల ముందు వాహనాలు పార్కింగ్ చేయకుండా చూసుకోవాలని, రోడ్లను క్లియర్‌గా ఉంచాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అంగన్‌వాడీలకు కందిపప్పు సరఫరాపై కొటేషన్స్‌కు దరఖాస్తు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

తెలంగాణ ప్రభుత్వం జిల్లాలోని 695అంగన్‌వాడీకేంద్రాలకు కందిపప్పు సరఫరాకోసం ప్రకటన జారీచేసినట్లు జిల్లా సంక్షేమ అధికారి జయంతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను వివరించారు. జనగామ జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల (జనగామ, కొడకండ్ల, స్టేషన్‌ఘన్‌పూర్) పరిధిలోగల 695అంగన్‌వాడీ కేంద్రాల వద్దకు ఫిబ్రవరి- మార్చి 2024 రెండు నెలల కొరకు కిలో లామినేటెడ్ ప్యాకెట్లతో బయోమెట్రిక్ ద్వారా నేరుగా కేంద్రాముల వద్దకు కందిపప్పు సరఫరా చేయుటకోసం ట్రాన్స్‌పోర్ట్ చార్జిలు, జీఎస్‌టీ కలుపుకుని కందిపప్పు సరఫరా చేయుటకు ఆసక్తిగల సంస్థలు, సరఫరాదారుల నుంచి కొటేషన్లను కోరుతున్నట్లు తెలిపారు. ఈకొటేషన్స్‌ను జిల్లా సంక్షేమ అధికారి, మహిళా పిల్లల సంక్షేమశాఖ నందు మార్చి 1వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియచేశారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్

రఘునాథపల్లి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :



రఘునాథపల్లి ఎంపీడీవోగా గార్లపాటి శ్రీనివాస్ మంగళవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ఎండి.హాషీం బదిలీపై ఆత్మకూరుకు వెళ్లగా ఆయనస్థానంలో గుండాలలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న గార్లపాటి శ్రీనివాస్ రఘునాథపల్లి ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను పంచాయతీ కార్యదర్శులు బోకే అందించి అభినందనలు తెలియచేశారు.

## గుట్ట భూమిని కబ్జాదారుల నుంచి కాపాడాలని తహసీల్దార్‌కు వినతి

రఘునాథపల్లి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని గుట్ట స్థలం 351సర్వే నంబర్‌లోగల గుట్టభూమిని ఆక్రమించుకుంటున్నందున అట్టి భూమిని కాపాడాలని వెల్ది గ్రామస్తులు తహసీల్దార్ యుగంధర్‌కు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిలుముల రమణాకర్ అనే వ్యక్తికి ఒక గుంట స్థలం ఇంటినిర్మాణంకోసం గ్రామపంచాయతీ కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇదే అదనుగా చేసుకుని సుమారు 300గజాల స్థలాన్ని కబ్జాచేసి ప్రహరీ నిర్మించుకుంటున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఇదేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తే తమపై దుర్భాషలాడుతున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు అతనికి ఉండవలసిన స్థలంలో హద్దులు ఏర్పాటు చేసి గుట్టభూమి కబ్జా కాకుండా చూడాలని గ్రామస్తులు తహసీల్దార్‌కు అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ది గ్రామ మాజీ సర్పంచ్‌లు పెద్దగోని ఉప్పలయ్యగౌడ్, రాసమల్ల యాదగిరి, మాజీ ఎంపీటీసీ దున్నపోతుల సత్తయ్య, వార్డుసభ్యులు పెద్దగోని రాజు, ఎడ్ల బాలనర్సు, గ్రామస్తులు కోయ్యడ యాదగిరి, జీడికంటి శ్రీనివాస్, ఎడ్ల సర్వేష్, సంకె నర్సయ్య, ఎడ్ల బాలరాజు, గుడిపాటి రాజకుమార్, రాసమల్ల వెంకటేష్, రమేష్, మహాత్మా, ఎల్లస్వామి, చెరుకు శ్రీనివాస్, రాసమల్ల కొమురయ్య, వై.శివశంకర్, ఆర్.మల్లేశ్, నీలం రామాంజనేయులు, సంకె యాదయ్య, ఎల్లయ్య, ఎడ్ల అజయ్, రాసమల్ల రాజు, ఎడ్ల యాకస్వామి పాల్గొన్నారు.



## చెరువులు, కుంటలు నింపాలని తహసీల్దార్‌కు వినతి



బచ్చన్నపేట, ప్రభాతవార్త : బచ్చన్నపేట మండలంలోని చెరువులను కుంటలను దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని నింపి రైతుల పంటలకు నీరు అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో దేవాదుల ప్రాజెక్టు ద్వారా చెరువులను కుంటలను నింపాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందచేశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలో ఉన్న 9పెద్దచెరువులు, 30కిపైగా ఉన్న చిన్నచెరువులను, కుంటలను నింపి ఎండిపోతున్న పంటలకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో వడగండ్ల వాన ద్వారా వేలాది ఎకరాల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందలేదని, ఇప్పటికైనా కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం వడగండ్ల వాన ద్వారా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.50వేలు నష్టపరిహారం అందించాలని కోరారు. లేనిపక్షంలో రైతన్నలను సమీకరించి ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బెల్లంకొం డ వెంకటేశ్, మినలాపురం ఎల్లయ్య, బైరగోని బలరాం, తాడెం రాములు, పర్వతం నర్సింహులు, జ్ఞానయ్య, కడకంచి మల్లేశం, అమ్మరాజు నర్సింలు, లక్ష్మీరాజిరెడ్డి పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓబిసీ జాక్ మహాపాదయాత్ర కరపత్రం విడుదల



రఘునాథపల్లి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : ఛలో మిరిగొనపల్లి ఆల్ ఇండియా ఓబీసీ జాక్ మహాపాదయాత్ర జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ఓబీసీ జాక్ వైస్‌చైర్మన్ పటేల్ వనజక్క పిలుపునిచ్చారు. రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఉద్యమం స్పూర్తితో మార్చి 1నుంచి మహాపాదయాత్ర విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్బంగా మండలకేంద్రంలో మంగళవారం ఆ యాత్రకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా బీసీలు అన్నిరంగాల్లో వెనుకబడ్డారని, దీనికి కారణం చట్టసభల్లో జనాభా బీసీలకు రిజర్వేషన్లు లేకపోవడమే అని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే తెలంగాణ వ్యాప్తంగా బీసీలను చైతన్యం చేయడం కోసం మహాపాదయాత్రను చేపట్టామని బీసీలందరు ఈ మహాపాదయాత్రను జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ జాక్ కార్యనిర్వాహక సభ్యులు చింతకింది కుమారస్వామి, చాపర్తి కుమార్, సింగారపు అరుణ, తాటికొండ సద్గుణ, సంగెం స్వరూప, ఉపసర్పంచ్ అలిబెల్లి సుధాకర్, మల్లేశం, కావటి రమేష్, వెంకటస్వామి, అంజయ్య, నక్కశంకరయ్య పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షాకిట్ల పంపిణీ

తరిగొప్పుల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, అబ్దుల్‌నాగారం ప్రభుత్వ పాఠశాల, తరిగొప్పుల బాలుర, బాలికల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా వస్తుసామాగ్రిని ఎంపీపీ జొన్నగోని హరిత సుదర్శన్‌గౌడ్, జడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకటరెడ్డి చేతుల మీదుగా మంగళవారం పంపిణీచేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు పరీక్షలలో భయాందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో ఇష్టపడి చదివి అధిక ఉత్తీర్ణత శాతం పొంది మండలానికి మంచి పేరు తీసుకరావాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, అర్జుల సుధాకర్‌రెడ్డి, జొన్నగోని కిష్టయ్య, చెన్నూరి సంజీవ, భూస యాదయ్య, ఏడెల్లి శ్రీనివాస్,అంకం రాజారాం, రాజేశ్వర్‌గౌడ్, రామరాజు, కిరణ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



చిల్పూర్, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి జిల్లా ప్రజాపరిషత్ పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న పిల్లలకు టీచర్స్‌డే నిర్వహించారు. ఈసందర్బంగా ప్రధానోపాధ్యాయురాలుగా జి.అనూష, డిఈవోగా పి.ఈశ్వర్, ఎంఎస్‌ఓగా ఎం.సంతోష్ పాల్గొన్నారు. మిగతా విద్యార్థులు వివిధ పాఠ్యాంశాలు బోధించే టీచర్లుగా వ్యవహరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు జయంతి, అరుణ, రాజు, ప్రసాద్, విద్యార్థులు రమ్య, అక్షర, హాసిని, మహేశ్వరి, అంజలి, శృతి, ఆకాశ్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల అందచేత

పాలకుర్తి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో మహాత్మా హెల్పింగ్



హ్యాండ్స్ వ్యవస్థాపకులు ఘంటా రవీందర్ ఆధ్వర్యంలో కేజీబీవీ ఇంటర్, టెన్త్ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, స్కేల్స్ ఇతర సామాగ్రిని 150మంది విద్యార్థులకు అందచేశారు. ఈకార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, కేజీబీవీ హెచ్ఎం నవీన్, స్కూల్ కాంప్లెక్స్ ఇన్‌చార్జి శోభ, హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు రాపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

పాలకుర్తి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :



పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం వెలమ సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా వీరమనేని హనుమంతరావు, అధ్యక్షులుగా వీరమనేని సోమేశ్వర రావు, ఉపాధ్యక్షులుగా వీరమనేని గోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శిగా వీరమనేని వెంకటేశ్వర్‌రావు, కోశాధికారిగా బచ్చు సోమేశ్వర్‌రావు, సలహా కమిటీ సభ్యులుగా వీరమనేని శ్రవణ్‌రావు, వీరమనేని తిమ్మరావు, వెంకటేశ్వరరావు, బచ్చు వెంకటేశ్వర్‌రావు, బొంపెల్లి నర్సింహరావు, బచ్చు ప్రకాష్‌రావు, పుస్కురి సోమేశ్వర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# పల్స్‌పోలియో కార్యక్రమంపై శిక్షణ

## -వైద్యాధికారి సరోజ

చెన్నారావుపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

మార్చి 3 నుండి మూడు రోజుల పాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి సరోజ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు అంగన్వాడీ ఉపాధ్యాయులకు, వైద్య సిబ్బందికి, బూత్‌లెవల్‌కి వాక్సినేటర్లకు శిక్షన ఇచ్చారు. ఈ సందర్భంగా మార్చి 3 రోజు ఆదివారం కేటాయించిన బూత్‌లో అప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని తెలిపారు.



మార్చి 4, మార్చి 5వ తేదిన తప్పనిసరిగా గృహ సందర్శన చేసి మిగిలిన పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ సందర్భంగా మార్చి 3న ఆదివారం మండలంలోని 34 గ్రామాలలో 36 కేటాయించిన బూత్‌లో అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా వాక్సిన్ వేయించాలని తెలిపారు. మండలంలో 0 నుండి ఐదు సంవత్సరాల పిల్లలు 2123 మంది ఉన్నట్లు వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి అన్ని శాఖల అధికారులు మండల ప్రజల సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మార్చి 3 తరువాత 4, 5వ తేదిలలో తప్పనిసరి గృహ సందర్శన చేసి మిగిలిన పిల్లలందరికి పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోస్టు ఆఫీసులో పీఎం సూర్యఘర్

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



నర్సంపేట పోస్ట్ ఆఫీసులో పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ మోది ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పోస్టర్ ఆవిష్కరించే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రమేష్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడానికి, సహజ వనరుల క్షీణతను నివారించడానిని సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తరించి సామాన్య ప్రజలపై కరెంట్ చార్జీల భారం తగ్గించడం కోసం కేంద్రంలోని మోడి ప్రభుత్వం పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా కోటి ఇళ్లకి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారు. ఇందులో భాగంగా ప్రజలు తమ ఇంటిపై సోలార్ ప్లేట్స్‌ని అమర్చుకోవాల్సి ఉంటుంది. దీని కోసం మోది ప్రభుత్వం దాదాపు గరిష్టంగా 78000 వకు సబ్సిడీ ఇవ్వనున్నారని, ఆసక్తి కలిగిన వారు వివరాలను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్టుమాస్టర్ దార్ల రాజేందర్, పోస్టల్ అసిస్టెంట్ రాజన్, మెయిల్, ఓవర్సర్స్ అశోక్, వీరభద్రయ్య, యూంటీఎస్ సూరేష్, సంపత్‌కుమార్, అనూష, శ్రీకాంత్, క్రిష్ణ, కిషోర్, నాగేందర్, రాజేందర్, ప్రశాంత్ తదితర పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవ సమాజంలో అసమానమైనది

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



స్వచ్ఛంద సంస్థల సేవ సమాజంలో అద్వితీయమై నదని, నిస్వార్థ్యమైనదని ప్రధానో పాధ్యాయురాలు రాజమౌళి అన్నారు. మదర్ థెరిస్సా గాంధీ, గురజిబ అప్పారావు, కందుకూరి వీరేశలింగం, రాజమౌళి మోహన్‌రాయ్, నుండి జయప్రకాష్ నారాయాణ్, జేడీలక్ష్మినారాయణ వరకు ఎంతో మంది సేవలు, సంస్కారణలు చేసి సమసమాజం పరిణామ క్రమంలో సేవకులుగా మన అందరికీ స్ఫూర్తిగా నిలిచారని అందుకే సమాజ సేవకుడు అంటేనే త్యాగ పురుషుడు అని కొనియాడారు. త్వరలో సుదర్శన్‌గౌడ్ మాట్లాడుతూ మేము సమాజంలోని ప్రతిభావంతులైన నీరుపేదలకు వెలికి తీసి వారిని అన్ని విధాల అండదండలు అందించి ప్రోత్సహిస్తున్నామని అట్టే విద్యా, వైద్యం ఉచితంగా అందించి మావంతు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రపంచ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని హనుమాన్ దేవల్ స్కూల్‌లోని 3, 4వ తరగతి ఇంగ్లీషు మీడియం పిల్లలకు ప్రధానోపాధ్యాయుడు కోరె రాజమౌళి అధ్యక్షతన తెలంగాణ స్వచ్ఛందం సంస్థ సమాఖ్య ఆధ్వర్యంలో అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, కార్యదర్శి కోట డేవిడ్, కోశాధికారి నాగెల్లి సారంగం, కన్వీనర్ కాసుల వెంకటాచారి, ఎస్‌జీటీ కుమార్‌రెడ్డిలు ఉచితంగా ఎక్కాల పుస్తకాలను పంపిణి చేశారు.

# విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త




పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో విజయ సంకల్ప యాత్ర విజయవంతం చేయాలని ఒంటెస్ట్ అభ్యర్థి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ కంభంపాటి ప్రతాప్ అన్నారు. నర్సంపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో యాత్ర ప్రముఖ డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రతాప్ మాట్లాడుతూ రాభోయే ఎంపీ ఎన్నికలలో బిజెపి విజయం సాధించాలని మహబూబాబాద్ పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేయాలని అందులో భాగంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయ సంకల్పయాత్రను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ యాత్ర మంగళవారిపేట గ్రామం వద్ద నర్సంపేట నియోజకవర్గంలో మొదలవుతుందని యాత్రలో ముఖ్య అతిథులుగా బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే.అరుణ, మాజీ శాసన సభ్యులు రఘునందన్‌రావుల సారథ్యంలో మహబూబాబాద్ జిల్లా నుండి నర్సంపేట డివిజన్‌లోకి యాత్ర మొదలవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి స్టేట్ కౌన్సిల్ మెంబర్ మల్యాల వినయ్‌కుమార్‌గుప్తా, కౌన్సిలర్ కవిత, వీరన్న, నాగోలు వార్డు కౌన్సిలర్ శీలం రాంబాబు, ఏడవ వార్డు కౌన్సిలర్ మినుముల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపల్లి రాజు, శివరాం, సీనియర్ నాయకులు రవీందర్, సప్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూస్తాం

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

రాభోయే వేసవిలో గ్రామాల్లో నీటి సమస్య లేకుండా చూస్తామని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో వేసవి నీటి సమస్యపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి నీటి సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. 34 గ్రామాల్లో ఎన్ని బావులు బోర్‌వెల్స్ ఉన్నాయి. చేతి పంపులు ఎన్ని ఉన్నాయి మిషన్ భగీరథ నీళ్ల వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అరుందతి, ఆర్‌డబ్ల్యూఎఇ మౌనిక, ఎంపివో శ్రీధర్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, సంతోష్, ప్రవీణ్‌కుమార్, రాజేంద్రప్రసాద్, రమేష్, పులి రఘుపతి, దిలీప్, ప్రదీప్, శ్రీనివాస్, సతీష్, నరేష్, రాజశేఖర్, యాస్మిన్, స్రవంతి, సరిత, ఎండి. రజియా, కావ్య, కొండాయిల్‌రెడ్డి, వినోద్‌కుమార్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట వార్త

## ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గత పది సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించడంలో అలసత్వం చేసిందని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించాలని పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని విచ్చలవిడిగా ఖర్చు చేసి ప్రజలకు ఉపయోగపడని ఎన్నో పనులు చేసిందని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే రెవిన్యూ, ఎక్సైజ్ రిజిస్ట్రేషన్ శాఖలకు సొంత భవనాలు లేకపోవడం వల్ల ఎన్నో ఏండ్ల నుంచి అద్దె భవనాలలో పాలన వెల్లదీస్తున్నాయని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పలు శాఖల కార్యాలయాలకు పక్కా భవనాలు నిర్మించాలని కోరారు.

## సెయింట్ థెరిస్సా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

నెక్కొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని సెయింట్ థెరిస్సా హైస్కూల్ పాఠశాలలో మంగళవారం స్వయంపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెట్ చల్లా యాకుబ్‌రెడ్డి-మమతరెడ్డిలు పేర్కొన్నారు. డీఈవోగా మాలోతు ప్రదీప్‌కుమార్, ఎంఇవోగా చెరుకు జీవన్‌కుమార్, ప్రధానోపాధ్యాయులుగా బాదావత్ చందన, కరస్పాండెంట్‌గా ఆకుతోట నిఖిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులుగా కీర్తి, నవ్య, శహరి, రవళి, రచన, ముఖేష్, నందు పలువురు విద్యార్థులు వ్యవహరించి పాఠవాలను భోదించి, చక్కటి వేశాదారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలి

దుగ్గొండి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త

గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను భలోపేతం చేయాలని వరంగల్ రోటరి క్లబ్ అధ్యక్షుడు మామిడాల రమేష్ అన్నారు. మండలంలోని తొగర్రాయి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోటరి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, షూ, పెన్నులు, పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు, రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, ప్రభుత్వం అందిస్తుందన్నారు. రోటరి క్లబ్ నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటుందన్నారు. అనంతరం అనంతుల సౌమ్య అన్వేష్ దంపతుల కుమారుడు పుట్టి రోజు సందర్భంగా విద్యార్థులకు 25వేల విలువగల బ్యాగులు, షూ, పెన్నులు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ వరంగల్ మాజీ అధ్యక్షులు బ్రహ్మదేవర ఆనందరావు, ఉపాధ్యక్షుడు అనంతుల కుమారస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, నాగేశ్వరచారి, పీఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, టిపిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఈదుల వీరస్వామి, ప్రధానోపాధ్యాయుడు కర్నకంటి రామ్మూర్తి, ఉపాధ్యాయులు రఘు, పద్మశ్రీ, నీరజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# వార్త ఎఫెక్ట్

**-అతి త్వరలో ఎర్రగట్టు వెంకన్న ఉత్సవ కమిటీ**

**-కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శేఖర్ రావు**

హసన్ పర్తి,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త) : హోళీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభం కానున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కమిటీని అతి త్వరలో



నియమించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శేఖర్‌రావు తెలిపారు. మంగళవారం వార్త దినపత్రికలో ప్రచురితమైన ఎర్రగట్టు వెంకన్న కుర్చీ కోసం కొట్లాట, అనే కథనానికి స్పందించిన ఆయన కమిటీ నియామకంలో అనేకమంది పోటీ పడడంతో కొంత ఆలస్యమైన విషయం వాస్తవమేనని, అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని, సీనియర్ కార్యకర్తలను దృష్టిలో ఉంచుకొని, కొత్తవారిని సైతం ప్రోత్సహిస్తూ కమిటీని రూపొందించాలనే ఆలోచనతోనే జాప్యం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు ఒకటి, రెండు రోజుల్లో కమిటీని ప్రకటించడం జరుగుతుందని అన్నారు. కమిటీ నియామకంలో ఎలాంటి పైరవులకి తావు లేకుండా సరైన కార్యకర్తలకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతుందని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాల నిర్వహణ సైతం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడం జరుగుతుందని తెలిపారు. జాతర సమయంలో భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.




## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావి గ్రామానికి చెందిన తీగల మల్లీశ్వరీ కటిక నిరుపేదకు మంగళవారం విశ్వఫౌండేషన్ అగ్నిహోత్ర టీమ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం మల్లీశ్వరి భర్త అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు, ఒక్క కుమారుడు ఉన్నారన్నారు. దీన స్థితిలో ఉండి గుడారంలో నివసిస్తు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వారి పరిస్థితిని తెలుసుకొని విశ్వఫౌండేషన్ అగ్నిహోత్ర టీమ్ సభ్యులు సింగిరెడ్డి కుమారస్వామి మానవత్వంతో రూ.2500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మందపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్లకంటి రామ్మూర్తి, కన్నెబోయిన ఓదేలు, యాదగిరి రాజేష్‌లు పాల్గొన్నారు.

## భారతరత్నకు ఘన నివాళులు

**-పివి కుటుంబ సభ్యులను సన్మానించిన తెలంగాణ బ్రహ్మణ సంఘం**

**-నేటి తరానికి దేశానికి పివి చేసిన సేవలు తెలియాలి: ఎమ్మెల్సీ వాణిదేవి**

భీమదేవరపల్లి,ఫిబ్రవరి27,(ప్రభాతవార్త :



పీవీ స్వగ్రామ వంగరలో భారతరత్న పివికి తెలంగాణ బ్రాహ్మణ సంఘం ఘన నివాళులర్పించారు. మంగళవారం పీవీ నివాసంలో తెలంగాణ కరణం నియోయ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బండారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పివి కుటుంబ సభ్యులైన పీవీ మనోహర్‌రావు, ప్రభాకర్‌రావు, ఎమ్మెల్సీ వాణిదేవి హాజరై పివి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ వాణిదేవి మాట్లాడుతూ.. నేటి తరానికి పీవీ దేశానికి చేసిన సేవలు తెలియడం కోసం లక్నేపల్లి వంగర గ్రామాలలో పీవీ స్మృతి వనం మ్యూజియంతో పాటు స్మారకాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పివి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని గుర్తు చేశారు. పివి వారసుడు ప్రభాకర్ రావు మాట్లాడుతూ.. పివికి భారత రత్న ప్రకటించడం వేలాది దేశ ప్రజలు తమకు అభినందనలు తెలిపారని, తెలంగాణ కరణం బ్రాహ్మణ సంఘం సభ్యులు ఘన నివాళ్ళ కోసం కోరగానే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. పీవీ నరసింహారావు వాడిన వస్తువులను భవిష్యత్తు తరానికి తెలియడం కోసం భద్ర పరిచే బాధ్యత పీవీ వారసులదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పివి మదన్‌మోహన్ పివి వారసులు అయినా సుభాష్, రాఘవేంద్ర, కుశప్ప పరిశ్రమకువేత్తలు అయినా నరేంద్ర ప్రదీప్, సీతయ్య గుప్తా, బక్షి శ్రీధర్‌రావు, శరత్, వామన్‌రావు, సంతోష్, తెలంగాణ 33 జిల్లాల బ్రాహ్మణ సంఘం నేతలు హాజరయ్యారు.

## కల్పవృక్ష నారసింహుని సేవలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సమీపంలో ఉన్న శ్రీ కల్పవృక్ష నారసింహస్వామి వారిని మంగళవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కుటుంబసమేతంగా దర్శించి ముడుపులు కట్టారు. ఈయనకు కల్పవృక్ష నారసింహ ఆశ్రమం నిర్వాహకులు డా.కృష్ణచైతన్యస్వామి ప్రత్యేక పూజాలు చేసి నృసింహ రక్ష, సాలగ్రామ తీర్థాన్ని అందజేశారు. ఆర్థిక పరిస్థితి, కుటుంబ సమస్యలు, విద్య, ఉద్యోగం కొరకు ప్రతినిద్యం భక్తులు ఇక్కడ ముడుపులు కట్టుకోవడం విశేషమని ఎమ్మెల్యే అన్నారు.

## గిరిజన కార్మికుల ఆకలి బాధను తీర్చండి

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మచారి**

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :




గిరిజన సంక్షేమ శాఖ కళాశాల అనుబంధ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు రావాల్సిన 18 నెలల వేతన బకాయిలు చెల్లించాలని గిరిజన కార్మికుల ఆకలి బాదలు తీర్చండి అంటూ నిరవధిక సమ్మె చేపట్టారు. తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జోక్యం చేసుకుని వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి డిమాండ్ చేశారు. పోస్టు మెట్రిక్ హాస్టల్స్, ఔట్‌సోర్సింగ్ వర్కర్లు, ఆశ్రమ పాఠశాలల ఐదు నెలల బకాయిల కోసం సమ్మె చేస్తున్నారని అన్నారు. 18 నెలలు వేతనాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను ఎన్నిసార్లు తీసుకెళ్ళినా స్పందించలేదన్నారు. పోస్టు మెట్రిక్ హాస్టల్‌లో పనిచేస్తున్న కార్మికులలో క్యాటరింగ్ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయూ హెచ్చరించింది. సమ్మెకు ప్రభుత్వం అధికారులే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నాగరాజు, హాస్టల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి హీరాలాల్, నాయకులు రామారావు, సుభద్ర, శ్యామల, నాగమణి, ఆదిలక్ష్మి, కాంతమ్మ, ధర్మమ్మ, రామయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి మల్లుభట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని దర్శించు కున్నారు. అదేవిధంగా గ్లోబల్ హ్యూమంటేరియల్ మిషన్ ఫౌండర్ సద్గురు మధుసూదన్ సాయి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అర్చకులు, అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శ్రీస్వామి వారి పట్టువస్త్రాలు అందజేసి భద్రాద్రి రామయ్య మెమొంటోను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

నర్సంపేట, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష పడినట్లు ఇన్‌స్పెక్టర్ రమణమూర్తి తెలిపారు. తన సిబ్బందితో కలిసి 10-02-2024 రోజున, 19-02-2024 రోజుల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇళ్లందుల నర్సయ్య, ఆలూరి వెంకటేశ్వర్లు అనే ఇద్దరు వ్యక్తులు వారి యొక్క వాహనాలు మద్యం సేవించి నడుపుతూ రాగా వారిని చెక్ చేయగా అధిక మోతాదులో మద్యం సేవించి ఉండటం వలనల అతనిని నర్సంపేట స్పెషల్ మెజిస్ట్రేట్ సెకండ్ క్లాస్ ఎ.వెంకటేశ్వర్లు, డీఓ పీసీ రాజులు మంగళవారం హాజరు పరుచగా ఇద్దరికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు 500 రూపాయల జరిమానా విధించినట్లు ఇన్‌స్పెక్టర్ డీ.రమణమూర్తి తెలియజేశారు. వాహనచోదకులు మద్యం సేవించి వాహనాలు నడుపకూడదని తప్పనిసరి అయిన వాహన పత్రాలు కలిగి ఉండి హెల్మెట్ ధరించాలని తెలిపారు.

## మెడికల్ షాప్ నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 27, (ప్రభాతవార్త

మెడికల్ షాపు నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని డ్రగ్ ఇన్స్‌పెక్టర్ అరవింద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆదు పలు మెడికల్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసి ఆయన నిబంధనలు పాటించని మెడికల్ షాపులకు షోకాజ్ నోటీసులు జారీచేసి, సమర్థవంతమైన వివరణ ఇవ్వాలని, లేనిచో, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాకుండా నివేధిత జాబితాలో ఉన్న ఆరోగ్యానికి హానికరమైన మందులను విక్రయించకూడదని అన్నారు. మెడికల్ షాపు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని మందులను కావలసిన ఉష్ణోగ్రతలో ఉంచాలని సూచించారు.



# జిల్లా గ్రంథాలయం చైర్మన్ పదవికి బెల్లంకొండ శ్రీనివాస్ దరఖాస్తు

మహబూబాబాద్,పిబ్రవరి27,ప్రభాతవార్త

మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవికి బెల్లంకొండ శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డికి ధరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ సమక్షంలో ధరఖాస్తును సమర్పించాననన్నారు. కాంగ్రెస్ పార్టీలో అనేక సంవత్సరాల నుండి చురుకుగా పనిచేస్తున్నానన్నారు. గతంలో 2006లో కంబాలపల్లి ఎంపిటిసిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందని గుర్తుచేశారు. గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేసిశా నన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని అంటిపెట్టుకొని ఉంటూ అనేక కార్యక్రమాలు నిర్వహించానన్నారు. బిఆర్ఎస్ అవినీతి అక్రమాలను వెలికితీస్తూ అనేక పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేశానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి



వచ్చిన తార్వత నా సేవలను గుర్తించి నాకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించ డం జరిగింద న్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ ఆశీసులు నాకు తప్పకుండా ఉంటాయని జిల్లా గ్రంథాలయ చైర్మన్ పదవి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

## నీటిఎద్దడి లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి

మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



మహబూబాబాద్ పట్టణంలో రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ఫిల్టర్‌బెడ్‌ను కమిషనర్ నోముల రవీందర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిల్టర్‌బెడ్ వద్ద నీటి సరఫరాను, నీటి శుద్ధి కేంద్రాన్ని, మోటార్ల పనితీరును పరిశీలించారు. ముందస్తు ప్రణాళికలు రూపొందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎఈ సురేష్, నీటి సరఫరా సూపర్‌వైజర్లు రామచంద్రు, సురేష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రోడ్డుప్రమాదంలో డ్రైవర్ మృతి

మరిపెడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ శివారు బోడతండాకు చెందిన గ్రానైట్ లారీ డ్రైవర్ బోడ రమేష్(38)సోమవారం రాత్రి తిరుమలాయ పాలెం మండల కేంద్రంలో రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో మృతిచెందాడు. ఖమ్మంలో ఓ గ్రానైట్ కంపెనీలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేష్ పని ముగించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో మద్యంమత్తులో ఉన్న మరో బైక్ నడుపుతున్న వ్యక్తి రమేష్‌ను బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలు కాగా ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారని బంధువులు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతునికి బార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

## వీరభద్రుని బ్రహ్మోత్సవాలకు వ్యాపారులు సహకరించాలి

కురవి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి కళ్యాణ బ్రహ్మోత్స వాలకు చుట్టుప్రక్కల ఉన్న వ్యాపార స్తులు సహకరించాలని తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎస్సై గోపిలు అన్నారు. మంగళవారం వ్యాపారులకు నోటీసులు జారీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ పవిత్రతను కాపాడుటలో ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ముఖ్యంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారు. మార్చి 7నుండి 22వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాల జాతరకు వచ్చే భక్తుల దృష్ట్యా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి రోడ్డుపై దుకాణాలు పెడితే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఎంపివో రఘుపతిరెడ్డి, జిపి ఈవో దివాకర్, సిబ్బంది నిపున్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడుదాం -తెలంగాణ యాదవమహసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు

గార్ల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో యాదవుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి సాధించు కుందామని తెలంగాణ యాదవ మహసభ జిల్లా అద్యక్షులు సూత్రపురాజు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం అధికారంలోకి రావడానికి 17శాతమున్న యాదవుల ఓట్లు కీలకమ వుతున్నాయి కాని పదవులకు ప్రాదాన్యతకు నోచుకోకపోవడం బాధాకరంగా ఉందన్నారు. నామినేటేడ్ పదవులు ఇస్తామని ఇంతవరకు ప్రకటించలేని ప్రభుత్త్వం పార్లమెంటు స్థానాలలో యాదవులకు సీట్లు ఇస్తాననడం నమ్మకం లేదన్నారు. జనాభా దామాషా ప్రకారం యాదవులకు రాష్ట్రంలో పదవు కోసం పోరాడాలని, ప్రభుత్వాలను పొగుడుతూ అల్పసంతోషులుగా బానిస బతుకులు బతకడం మానండి కోరారు. జనాభాలో 3శాతం లేని వారికి ఎన్నో పదవులు దక్కుతున్నాయో గమనించండి యాదవ సోదురులారా ఇప్పటికైనా మేల్కోనండి పార్టిని నమ్ముకొని ఎన్నో యేండ్లుగా సేవలు అందిస్తున్న వారికి రాష్ట్రమంత్రి పదవుల్లో,నామినేటేడ్ పదవుల్లో పార్టిపదవుల కోసం మనవాటా కోరకు పోరాడుకుందాం అని ఆయన సంఘానికి పిలుపునిచ్చారు.

## చదువుతో పాటు అన్నిరంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

గార్ల, ఫిబ్రవరి27 ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనే కాకుండా అన్ని రంగాల్లో తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని మీ లక్ష్యాలను చేరుకోవడానికి అందుకు యాజమాన్యం తోడ్పాటు అందించడం కొసం ఎంతో కృషి చేస్తుందని నిర్మలా హైస్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ శలెట్, ప్రిన్సిపాల్ సిస్టర్ జైస్ అన్నారు. పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బాస్కెట్‌బాల్ మైదానంను మంగళవారు వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసందర్బంగా వారు మట్లాడుతు చదువతో పాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, నేటి సమాజంలో శారీరక శ్రమలేకపోవడం వ్యాధి నిరోదక శక్తి తగ్గిపోతు వ్యాధులను తట్టుకొనే శక్తిని కోల్పతున్నామన్నారు. క్రీడలు మానసీక ఉల్లాసాన్ని, శారీక దృఢత్వాన్ని ఇస్తుందని, మీకుఆసక్తి గల క్రీడలలో నైపుణ్యాలను పెంచుకోవడం అలవాటు చేసుకోవాలని అందుకు పాఠశాల యాజమాన్యం సహకారం ఉంటుందని వారు సూచించారు. గార్ల విచారణ గురువు, సహాయక గురువులు పాథర్ దిలీప్, కిరణ్, వైస్‌ప్రిన్సిపాల్ సిస్టర్ సినీ, సిస్టర్స్ రోస్మిన్ జెర్లిన్, జీనా, క్రీడాఉపాద్యాయులు పవన్, ఉపాద్యాయులు రవి, నరేష్, ప్రవీణ్, సురేందర్, శేఖర్, శివకృష్ణ, శ్రీనివాస్, బాలస్వామి, నాగమాల, సరిత, శిరోమణి, కళ్యాణి, బంగారమ్మ, కరుణ, సాహితి, రమణ, వాణి, నితిన్, సోనా, లావణ్య, తదితరులున్నారు.






## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

మరిపెడ,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



నేడు ఎంపిడివో కార్యాలయ ఆవరణలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు మరిపెడ తహశీల్దారు సైదులు తెలిపారు. మంగళవారం తహశీల్దారు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఉదయం 11గంటలకు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. తెల్లరేషన్‌కార్డు దారులు ఈకెవైసి గడువు ఈ నెల 29న ముగుస్తున్నందున కార్డుదారులు త్వరితగతిన ఈకెవైసి చేయించుకోవాలన్నారు. ఆయన వెంట ఆర్.ఐ శరత్, బి.నంద తదితరులు ఉన్నారు.

## పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల నుండి తహశీల్దారు కార్యాలయం వరకు 2కె రన్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ జీవన గమనంలో ప్రతి ఒక్కరు పొదుపును అలవాటు చేసుకోవాలన్నారు. పొదువు ఆవశ్యకతను కుటుంబ సభ్యులందరికి అలవాటుగా మార్చాలన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ మూర్తి బ్యాంకులలో పలు పొదుపు పథకాల గురించి వివరించారు. బ్యాంకు ఉద్యోగులు, యువకులు పాల్గొన్నారు.

## బిజెపి విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలి

**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజవర్ధన్‌రెడ్డి**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



నేడు మహబూబాబాద్ జిల్లాకేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే విజయ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రాజవర్ధన్‌రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని స్థానిక తహశీల్దారు కార్యాలయం నుండి యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ యాత్రకు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె అరుణ, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్‌రావులు హాజరవుతున్నారన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 375సీట్లు సాదించి మూడవసారి ప్రధానమంత్రిగా నరేంద్రమోడి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ పాలనలో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఈ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ సంకల్పయాత్రను జయప్రదం చేయాలన్నారు.

# విజయసంకల్ప యాత్రను జయప్రధం చేయండి



పార్టీ అధ్యక్షుడు పల్లె కుమార్, ఎస్సీ మోర్చ మహబూబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, ఎంపీటీసీ సాయిని ఝాన్సీ, నాయకులు యాకయ్య, రాజేష్, శేఖర్, భరత్, నవీన్, శివసాయి, సందీప్, శ్రీనివాస్, నగేష్, కువారస్వామి, రవితేజ, రవి, చారి, నూకల నవీన్ తదితరులు పాల్గొన్నారు

**తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

బిజెపి విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణలో చేపట్టిన విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాంమోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యలయంలో విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంమోహాన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి మోడి సర్కార్ నినాదంతో బిజెపి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్ర మార్చి 01న పాలకుర్తి నోయోజకవర్గంలో ప్రవేశిస్తుందని అదే రోజున సాయంత్రం 5 గంటలకు డివిజన్ కేంద్రంలోన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభకు బిజెపి శ్రేణులు అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్రమోడీ నాయకత్వమే ఈ దేశానికి శ్రీరామ రక్ష అని ప్రజలు భావిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు మోడీకి మద్ధతు తెలిపి మూడోసారి ప్రధాని చేయబోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**పెన్‌పహాడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

మండలంలోని చేదెళ్ల గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మంగళవారం నాలుగో రోజుకు చేరాయి. ఉత్సవాలలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వారి మొక్కుబడులు చెల్లించి అదేవిధంగా తెలుగు రాష్ట్రాల కబడ్డీ క్రీడలు రెండవ రోజు కొనసాగుతున్నాయి. ఈ క్రీడలు క్రీడాకారులకు దేహ దారుఢ్యం మానసిక కోల్లాసం పెంపొందిస్తాయని ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి అన్నారు. చెట్ల ముకుందాపురం గ్రామంలో విగ్రహాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, పిఎసియస్ చైర్మన్ వెన్న సీతారాం రెడ్డి, మాజీ సర్పంచ్లు పరెడ్డి సీతారాం రెడ్డి, రాయిరాల శోభారాణి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి, పిఎసియస్ మాజీ వైస్ చైర్మన్ వరికల్లు శ్రీనివాస్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దేశగాని రాజీవ్ గాంధీ, కోశాధికారి జాల సైదులు, కార్యదర్శులు గొట్టిపర్తి గోవిందు, కొండమీది పిచ్చయ్య, నాయకులు బిజీగా గోపి, కీర్తి



వెంకటరావు, జూలకంటి రాజశేఖర్ రెడ్డి, దొంతగాని రాంబాబు, జూలకంటి శ్రీనివాస్ రెడ్డి, మడ్డి అంజిబాబు, వెన్న సైదిరెడ్డి, గొట్టిపర్తి గోపయ్య, పందుల నాగరాజు, గొల్ల గోపుల గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కుక్కల దాడిలో దూడ మృతి

**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



ఊర కుక్కల దాడిలో ఓ లేగదూడ మృతి చెందిన సంఘటన మండలంలోని నాయకపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామంలో తండ యాకాంబ్రంకు చెందిన 8 మాసాల వయసున్న బర్రెదూడ ఈ కుక్కల దాడిలో మృతి చెందింది. రోజులాగే రోడ్డు పక్కన ఉన్న స్థలంలో మేత మేస్తుండగా దూడపై ఊరకుక్కలు దాడి చేసాయని, ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన దూడ మృతి చెందిందని యా కాంబ్రం తెలిపాడు. గ్రావ ంలో ఊర కుక్కల బెడద తీవ్రంగా ఉందని, దూడలు, మేకలు, చిన్న పిల్లలు వీటి బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చే సారు. అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తిపై కేసునమోదు

**రఘునాథపల్లి, ఫిబ్రవరి27 ప్రభాతవార్త :**

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఓ వ్యక్తిపై కేసునమోదు చేయడంతోపాటు జరిమానా విధించినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం తరిగొప్పుల సుధాకర్ హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఈనెల 26న మద్యం సేవించి వాహనాన్ని నడుపుతూ రఘునాథపల్లి ఎస్ఐ రఘుపతికి పట్టుబడగా సదరు వ్యక్తిని మంగళవారం జనగామ కోర్టు సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ వెంకట్రాం నర్సయ్య ముందు హాజరుపర్చగా అతనికి ఒకరోజు జైలు శిక్ష, రూ. 2వేలు జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్యం సేవించడం హానికరమని, మద్యం తాగి వాహనాలు నడిపితే సహించేది లేదని ఎంతటి వారిపైనా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కృష్ణవేణి స్కూల్ పది విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు

**పోచమ్మ మైదాన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తూ వారి బంగారు భవిష్యత్‌కు నాణ్యమైన విద్యతో పాటు చక్కటి బోధనను అందిస్తున్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ దేశాయిపేట్ బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో వరంగల్ కొత్తవాడలోని పద్మశాలి కమ్యూనిటీ హాల్లో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ వైస్ చైర్మన్ వట్నాల శ్రీనివాస్, అకాడమిక్ డీన్ పి.కళ్యాణ్‌రామ్ విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ ద్వారా విద్యార్థులకు ఉత్తమమైన, నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విద్యార్థుల ఉన్నతమైన భవిష్యత్‌కు చక్కటి అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధనను అందిస్తూనే విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహనను కల్పిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు తమ ఆశయాలను కొనసాగిస్తూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు ఎక్కడా నిరుత్సాహపడకుండా కష్టపడి చదివి రానున్న పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులు నృత్యాలు, ఆట పాటలు, వినోద కార్యక్రమాలు ఆద్యంతం అందరినీ అలరించాయి. ఈ వీడ్కోలు కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కళ్యాణ్ రామ్, వైస్ ప్రిన్సిపాల్, ఇన్‌ఛార్జి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు. ఘనంగా మాతృభాషా దినోత్సవం

# టైలర్స్‌డే ని ఘనంగా జరుపుకోవాలి

**హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

కుట్టు మిషన్ కనిపెట్టి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి జీవనోపాధిని కల్పించిన కుట్టు మిషన్ నిర్మాత విలియమ్స్ హోని స్మరించుకుంటూ టైలర్స్ సోదరులు ఫిబ్రవరి 28 టైలర్స్ డేను ఘనంగా జరుపుకోవాలని జిల్లా టైలర్స్ యూనియన్ నాయకులు షేక్ బాజీ ఉల్లా కోరారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో జరి గిన టైలర్స్ యూనియన్ సమావేశంలో బాజీ ఉల్లా మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా టైలర్స్ డేని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కావున టైలర్స్ సోద రీమణులందరు బుధవారం ఉదయం 10.30కు స్థానిక గాంధీపార్క్ వద్దకు చేరుకొని టైలర్స్‌డేని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ నాయకులు మామిడి శ్రీరాములు, పర్వతపు సతీష్, రామారావు, సిగ సత్యనారాయణ, కోలపూడి డేవిడ్, సిలివేరు సోములు, రెబ్బ శ్రీనివాస్, పి.వెంకటేశ్వర్లు, సిలివేరు శ్రీనివాస్, ఎలమద్ది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాగు, తాగునీరు విడుదల చేయాలని మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మానం

**నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త**

నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో సాగుచేసిన యాసంగి పంటకు సాగునీరు విడుదల చేయాలని నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవ తీర్మా నం చేశారు. మంగళవారం నేరేడుచర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి లకుమల్ల జ్యోతిభిక్షం అధ్యక్షతన నిర్వహించారు. ప్రస్తుత యాసంగి పంటకుసాగర్ ప్రాజెక్ట్ నుండి నీరు విడుదల కాకపోవడంతో బోర్లు, బావులు, చెరువులను ఆధారంగా చేసుకొని సాగు చేసిన వరిపంట నీరులేక ఎండిపోయే పరిస్థితి నెలకొందని, వేసవికాలం సమీపించినందున తాగు నీటి సమస యలు ఉత్పన్నం అవుతున్నందున ప్రభుత్వం వెంటనే సాగు, తాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య ప్రతిపాదించగా కల్లూరు ఎంపిటిసి నందిపాటి నాగవేణి బలపరచడంతో సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతవేసవికాలంలో గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడం కోసం అవసరమైన ట్రాన్స్ ఫార మ్లర్లను ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించినట్లు ట్రాన్స్కో ఏఈ శ్రీనివాస్ తెలిపారు. వైద్యాధికారి పున్నా నాగిని మాట్లాడుతూ మార్చి 3న నిర్వహించే పల్స్‌పోలియో సందర్భంగా నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో 30 బూత్‌లలో120మంది సిబ్బందితో పిల్లలకు పోలియో చుక్కలు వేయన్నునట్లు, మార్చి 4, 5 తేదీలలో ఇంటింటా పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. మండలంలో మంచినీటి ఎద్దడి నివారణకు ప్రభుత్వం రూ.17 లక్షలు మంజూరు చేసినట్లు మిషన్ భగీరథ ఏఈ మహేష్ తెలిపారు. గృహాలలో మిషన్ భగీరథ పైపులకు ఏర్పాటు చేసిన ఫ్లో వాల్‌ను గృహస్థులు తొలగించడంతో అందరికీ నీరు అందడం లేదని ఫ్లోవాల్‌ను తొలగించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. మంచినీటి నల్లాలకు ఫ్లోవాల్ తొలగించకుండా గ్రామపంచాయతీల ద్వారా సర్క్యులర్ జారీ చేయిస్తానని ఎండివో సోమసుందర్‌రెడ్డి తెలిపారు. మండలంలో53మంచి నీటి ట్యాంకులకుగాను ముసోడు తండా, శ్రీరామ్‌నగర్ గ్రామాల వాటర్ ట్యాంక్‌లకు మిషన్ భగీరథ నీరు అందడంలేదని తెలిపారు. మిషన్ భగీరథ నీటిని పంట పొలాలకు వినియోగిస్తున్న నలుగురిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు ఏఈ శ్రీనాధ్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, ఆయా శాఖల అదికారులు, ఎంపిటిసిలు, పంచాయితీ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## -ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

**వలిగొండ, ఫిబ్రవరి27,ప్రభాతవార్త :**

రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండలంలోని లోతుకుంట గ్రామంలోని మోడల్ స్కూల్ సెంటర్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సవరం 178 మంది, ద్వితీయ సంవత్సరం 173 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వెంకటేశ్వర జూనియర్ కళాశాల సెంటర్‌లో ప్రథమ సంవత్సరం 153 మంది, ద్వితీయ సంవత్సరం 137 మంది విద్యార్థులు వ్రాయనున్నట్లు ప్రిన్సిపాల్ వై.రామ, లక్ష్మీకాంత్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లును పూర్తి చేశామని, అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు చేశామని తెలిపారు. విద్యార్థులు ఉదయం 8 గంటల నుండి ప్రవేశం ఉంటుందని, ఒక్క నిమిషం అలస్యం అయిన ప్రవేశం ఉండదని, విద్యార్థులు 8:45 గంటల వరకే సెంటర్లకు చేరుకోవాలని సూచించారు. ఎస్ఐ డి.మహేందర్ లాల్ మాట్లాడుతూ.. ఇంటర్ పరీక్షల సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, విద్యార్థులు సమయానికి సెంటర్లకు చేరుకోవాలని సూచించారు.

# చింతలగట్టులో నేడు తిరుగువారం పండుగ

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణంలో ఈనెల 28న తిరుగువారం పండుగ చేయనున్నారు. ఈనెల 21 నుండి నాలుగు రోజుల పాటు చింతలగట్టు మహాజాతర ఘనంగా కొనసాగిన విషయం తెలిసిందే. జాతర అనంతరం నిర్వహించే తిరుగువారం పండుగను బుధవారం నిర్వహించనున్నారు. ఈమేరకు జాతర కమిటీ, పూజారుల కమిటీల ఆధ్వర్యంలో తిరుగువారం పండుగకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర సమయంలో సమ్మక్క, సారాలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, నాగులమ్మ దేవతలను గద్దెలకు తరలించిన సంబంధింత వంశీయులు, వడ్డెల ఆధ్వర్యంలో అందరు కూడా జాతర ప్రాంగణానికి తరలివస్తారని, ఉదయం 9 గంటల నుండి ఈ వేడుక ప్రారంభం అవుతుందని జాతర కమిటీ అధ్యక్షుడు పెనక నాగయ్య తెలిపారు. ముందుగా గద్దెలను శుద్ధి చేసి అడవి పూలతో అలంకరిస్తారని, ఆ తర్వాత ప్రత్యేక పూజలు నిర్వహించి మేకపోతును సమర్పిస్తారని తెలిపారు. ప్రాంగణంలో బోనాలు తయారు చేసి అన్ని దేవతల గద్దెల వద్ద



సమర్పిస్తారని, ఆదివాసీ పెద్దలను భోజనాలకు ఆహ్వానించి వేడుక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా మండలంలోని ఏపూరు శివారులోని పాకాలవాగు గబ్బిలాలమడుగు జాతర వద్ద కూడా బుధవారం తిరుగువారం పండుగ నిర్వహించనున్నారు.

# విద్యార్థులందరూ పది జిపిఏ సాధించాలి

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

వచ్చే నెల 18 నుండి జరగనున్న ఎస్ఎస్సి వార్షిక పరీక్షలను విద్యార్థులు సమర్థవంతంగా ఎదుర్కోవాలని, ప్రతి విద్యార్థి 10 జిపిఎ సాధించే విధంగా కష్టపడి చదువాలని ఎస్ఎస్సి పరీక్షల ప్రత్యేకాధికారి, డిటిడిఓ ఎర్రయ్య కోరారు. గూడూరులోని జెడ్పీ బాలికల ఉన్నతపాఠశాలను మంగళవారం ఆయన సందర్శించి ఎస్ఎస్సి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలకు సిద్ధమవడానికి సంబంధించి పలు సూచనలు చేసారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా పరీక్షలకు హాజరు కావాలన్నారు. అదేవిధంగా వచ్చే నెల 1 నుండి నిర్వహిస్తున్న ప్రీఫైనల్ పరీక్షలకు కూడా సిద్ధం కావాలని కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో ఏర్పాటు చేసిన



సమావేశంలో ఆయన పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుజాత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తుంది

*తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త*

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని కా ంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని కా ంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్,పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్ తెలిపారు.మంగళవారం గృహజ్యోతి,రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సందర్భంగా డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహజ్యోతి పథకంతో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ రూ.500 వంట గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వం అమలు చేసి చూపిందని అన్నారు.తెల్ల రేషన్ కార్డు ఉండి 200 యూనిట్ల లోపు గృహ విద్యుత్ వినియోగించే వారందరికి ఈ పథకం వర్తింస్తుందని తెలిపారు.రూ.500 గ్యాస్ సిలిండర్ హామీ అమలుతో మహిళలకు వంట కష్టాలు ఉండబోవన్నారు.త్వరలోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ కూడా చేస్తారని తెలిపారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తి చేసిందని మరో 6 వేల ఉద్యోగాలు భర్తి



చేయబోతుందని తెలిపారు.పాలకుర్తి నియోజకవర్గంలో నిరుద్యోగ యువకుల ఉద్యోగాల కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గుర్తూరులో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్,భూసాని రాము,గజానంద్,కాంగ్రెస్ నాయకులు చెవిటి సధాకర్,హనుమాండ్ల నరేందర్ రెడ్డి, యాదవ్,కిషన్ రెడ్డి,సోవి ా ం డ్డి, కర్ర అశోక్ రె డ్డి,కృష్ణ,నరేష్,రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకం చత్రపతి శివాజీ

*తొర్రూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త*

నేటి యువతకు స్ఫూర్తిదాయకం చత్రపతి శివాజీ అని ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్యలు అన్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని సాయినగర్‌లో భజరంగ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాతృభూమిపై శివాజీకి ఉన్న మక్కువ అఖండా భారత సామ్రాజ్యమే లక్ష్యంగా మొగల్ చక్రవర్తులను ఎదురించి పోరాడిన మరాఠా యోధుడు చత్రపతి శివాజీ శైర్యానికి ప్రతిరూపమని అన్నారు.హైందవ జాగృతికి,భారతీయుల హిందూ సంరక్షణకు ఎంతో కృషి చేసారని తెలిపారు.నేటి యువత శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి,కౌన్సిలర్లు సంగీత రవి,ఎన్నమనేని శ్రీనివాసరావు,భూసాని రాము,చెకిలేల మణిం ాజ్,గజానంద్,విగ్రహ దాతలు తూర్పాటి శివ,భజరంగ యూత్ అధ్యక్షుడు




తూర్పాటి సతీష్,ఉపాధ్యక్షుడు చిల్లా సాయినాథ్,సంప త్,కోశాధికారి శార్ల సతీష్,విష్ణు,నీలేష్,పవన్,సమ్మల్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పెంచిన పెన్షన్ల మొత్తాన్ని అమలు చేయాలి

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా ఆసరా పేన్షన్ల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు పెన్షన్ చెల్లింపు అమలు చేయాలని కోరారు. గృహలక్ష్మి పథకం కింద ఇందరమ్మ ఇళ్ల మంజూరులో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్యాస్ సిలండర్లు ఉచితంగా అందజేయాలని, బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయించాలని కోరారు. వికలాంగులకు ఇందిరమ్మ జీవితబీమాను తిరిగి అమలు చేయాలని విజ్ఞప్తి చేసారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో నిరుపేద వికలాంగ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరారు.

# నేడు బిజెపి విజయ సంకల్పయాత్ర

*గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో ఈనెల 28న బిజెపి విజయ సంకల్పయాత్ర నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన మల్లేష్ తెలిపారు. ఆరోజు సాయంత్రం 4 గంటలకు బస్టాండ్ సెంటర్‌లో సంకల్పయాత్ర సందర్భంగా పార్టీ రాష్ట్ర నేతలు ప్రజలనుద్దేశించి మాట్లాడుతారన్నారు. ఈ కార్యక్రమానికి మండలానికి చెందిన బిజెపి శ్రేణులు పెద్దెత్తున తరలిరావాలని కోరారు.

# గుడి నిర్మాణానికి విరాళం అందజేత

*కేసముద్రం రూరల్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త*



మండలంలోని బేరువాడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కనకదుర్గమ్మ ఆలయ నిర్మాణానికి సమ్మిగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరాళం అంజేసారు. ఈమేరకు సంస్థ వ్యవస్థాపకుడు సమ్మయ్యగౌడ్ గుడి నిర్మాణానికి అవసరమైన 50 బస్తాల సిమెంట్ కొరకు రూ.18 వేలు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పలు గ్రామాల్లో గుడి నిర్మాణాల కోసం గ్రానైట్ అందజేయడం జరిగిందని అన్నారు. తన వంతు సహాయాన్ని అందించిన సమ్మయ్యగౌడ్‌కు ఆలయ కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోడ కవిత, రాజేందర్, రాజమణిభీముడు, ప్రవీణ్, మామ్, హచ్యా, లక్‌పతి, రాజునాయక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకానికి అర్హులైన వారందరికి ఉచిత విద్యుత్

*మిర్యాలగూడ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త*

గృహ జ్యోతిపథకం మిర్యాలగూడ డివిజన్‌లో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు మిర్యాలగూడ విద్యుత్ డిఈ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలో 13 మండలాల్లో 1,33,674 మంది విద్యుత్ గృహ వినియోగదారులు ఉన్నారని, అందులో అహారభద్రత రేషన్‌కార్డులు అదార్ నెంబర్ లింక్ చేసుకొని డివిజన్ వ్యాప్తంగా 84,220మంది(63శాతం) గృహవినియోగదారులు ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారని తెలిపారు. డివిజన్ వ్యాప్తంగా గృహజ్యోతి పథకం కింద రేషన్ కార్డు ఉన్న వారికి నెలకు 200 యూనిట్ ఉచిత విద్యుత్ పొందనున్న వివరాలు ఇలా ఉన్నాయి. మిర్యాలగూడ ఒన్‌టౌన్‌లో 25,934 మంది గృహవినియోగదారులు ఉండగా 12,729 మంది ఉచిత విద్యుత్ ప్రయోజనం పొందనున్నారు. మిర్యాలగూడ టౌన్-2 పరిధిలో 14,760 మంది గృహ వినియోగదారులు ఉండగా 9,075 మంది గృహ వినియోగదారులు ఉచిత ప్రయోజనం పొందేందుకు అర్హులన్నారు.

## కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా టియూడబ్ల్యుజే(ఐజేయు) 2024 డైరీ ఆవిష్కరణ

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమారన, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యాం ఆధ్వ ర్యంలో నూతన టియూడబ్ల్యుజే(ఐజేయు) డైరీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరేలు ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల నూతనంగా జిల్లా డిపిఆర్ఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్‌రావుకు ఐజేయు సంఘం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. జిల్లాలో వివిధ పత్రికల్లో, ఛానెల్‌లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి పది గుంటల ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఐజేయు నాయకులు కోరగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సానుకూలంగా స్పందించాలరిన ఐజేయు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టియూడబ్ల్యుజే(ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల



శ్రీనివాస్, జిల్లా కోశాధికారి చింతల కుమార్ ఆయదవ్, సీనీయర్ జర్నలిస్ట్ సమ్మయ్యు గౌడ్, శనిగరం లక్ష్మణ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు సాంభయ్యు, చిన్న పత్రికల సంఘం జిల్లా అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, రజనీకాంత్, సంతోష్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాము, మల్లయ్యు, రమేష్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మేడారం జాతర హుండీలు హన్మకొండ స్ట్రాంగ్ రూమ్‌లో భద్రం

**-29 నుండి లెక్కింపు ప్రారంభం**

**-భారీ భద్రత ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

**-10 రోజులు పట్టనున్నట్లు వెల్లడి**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఆసియా ఖండంలోనే కుంబమేళ మహాజాతరగా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగిన మేడారం మహాజాతరకు సంబందించిన హుండీలను అధికారులు హన్మకొండలోని టిటిడి కార్యాలయానికి తరలించారు. పూర్తిగా నిండిన 512 హుండీలను పోలీసు భారీ బందోబస్తు మధ్య తరలించి హన్మకొండ స్ట్రాంగ్ రూమ్‌లో అధికారులు భద్రపరిచారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద దేవాదాయ శాఖ అధికారులు గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. సమ్మక్క సారక్క హుండీలను ఈ నెల 29 నుంచి లెక్కించనున్నట్లు 10 రోజుల పాటు ఈ లెక్కింపు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. గత రెండేళ్ల క్రితం జరిగిన మేడారం కుంబమేళ మహాజాతర ఈ ఏడు భారీగా పెరగడంతో గతం కంటే ఈ ఏడు ఆదాయం ఎక్కువగా రానున్నట్లు






## ఫ్రీ' కరంటే... రూ.500లకే గ్యాస్

**మొదటి పేజి తరువాయి :**

ప్రభుత్వం కసరత్తు చేసింది. వెంటనే రుణమాఫిని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుంది. కాగా పెన్షన్ పెంపు కూడా దశల వారిగా అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో పాటు దరణిపై సబ్‌కమిటిని నియమించగా వారి నివేదిక ఆధారంగా దరణి పోర్టల్‌తో మార్పులు చేసి దరణి స్థానంలో భూమాత పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలుస్తుంది. రైతుబందు పథకంలో మార్పులు తీసుకొచ్చి వ్యవసాయేత భూములకు రైతుబందు వర్తించకుండా ప్రణాళిక సిద్దం చేసి 5, 10 ఎకరాల లోపు రైతులకు రైతుబందును అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా త్వరలో జరుగబోయే లోక్ సభ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో భాగంగా వీటి అమలుపై దృష్టిసారించాలని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో మెజార్టీ లోక్ సభ స్థానాలు గెలిపించుకొని శ్రీమతి సోనియా గాంధీ రాహుల్‌కు గిఫ్ట్‌గా ఇవ్వాలనే మంత్రులు, తెలంగాణ పీసీసీ ఆలోచనతో గెలుపు గుర్రాలను అన్వే షించే త్వరలోనే అభ్యర్థులను ప్రకటణ చేయను న్నట్లు తెలుస్తోంది.



## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**

మహబూబాబాద్,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



జిల్లాలో రానున్న వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి లేకుండా ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ సంబందిత అధికా రులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరెట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రత్య మ్నాయ వనరులను అదుబాటులో ఉంచు కోవాలని అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయా లన్నారు. తక్షణమే జిల్లాలో బోర్ల పనితీరుపై నివేదికలు ఇవ్వాలన్నారు. చిన్నచిన్న మరామత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. నీటిపారుదల అధి కారులు సేద్యంకంటే త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు సాగునీరు వృధా కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటిలు, పంచా యతీలలో పైప్‌లైన్ల లీకేజీలను గుర్తించి నీరు వృదా కాకుండా సత్వరమే మరామత్తులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో రమాదేవి, సిపిఓ సుబ్బారావు, ఇరిగేషన్ ఈఈ సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్

**- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :



నేటి (బుధవారం) నుంచి ఇంటర్మీ డియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసు లోనికి రానివ్వకుండా, ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు వ్రాయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వ ర్‌రెడ్డి మంగళ వారం ఒక ప్రక టనలో బెస్ట్ ఆఫ్ లక్ తెలియచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మీ భవిష్యత్‌కు కీలకమైన మలుపు ఇదేనని, పరీక్షా హాల్‌కు సకాలంలో చేరుకోని ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, మీ లక్ష్యం దరికి తప్పకుండా చేరుస్తుందని తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన పెంచుకోవాలి

**మొదటి పేజి తరువాయి :**



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 26 నుంచి మార్చి 2 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారాన్ని పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌డిఎం రాజ్ కుమార్, ఆర్‌డిఓ శ్రీనివాస్ స్థానిక యువత బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

### త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా

## అధికారులు చర్యలు తీసుకోవాలి

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**

వేసవికాలం దృష్ట్యా ఎక్కడ కూడా తాగునీటి సమస్యలు తలెతత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఇతర అటవీ అధికారులతో వేసవికాలంలో త్రాగునీటి గురించి సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే సమన్వయ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలో త్రాగునీటి పైపులైన్ల లీకేజీ సమస్య ఎక్కువ ఉందని, వాటి మరమ్మత్తు పనులను వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మసాగర్, వడ్డేపల్లి, కేయూ ఫిల్టర్ బెడ్ల నుంచి త్రాగునీటి సరఫరా బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని, ఆ ఫిల్టర్ బెడ్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తం చేయాలని సూచించారు. తాగునీటి సమస్యలు రాకుండా ప్రతి రోజు ఈ అంశంపై అధికారులు సమీక్షించాలని అన్నారు. అదేవిధంగా నయీమ్‌నగర్ నాలా అభివృద్ధి పనులు జరిగేటప్పుడు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ పోలీస్ చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజలకు, ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా దారి మళ్లింపునకు ఉన్నత ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలన్నారు. నయీమ్‌నగర్ నాలా అభివృద్ధి పనులు ప్రారంభ కానున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ అంశంపై ట్రాఫిక్ సిఐ సీతారెడ్డిని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రానున్న రంజాన్ పండుగ, సాగునీటికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎభారీ, ఏసీపీ కొత్త దేవేంద ర్‌రెడ్డి, డీఎంహెచ్‌వో డా.సాంబ శివరావు, మైనార్టీ వెల్ఫేర్ డిడి మేన శ్రీను, జీడబ్ల్యూఎంసీ ఎస్ఈ ప్రదీప్, చంద్రకృష్ణారావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకన్న, ఈఈ రాజయ్యు, ఎలక్ట్రికల్ ఈఈ సంజయ్, ఇరిగేషన్ అధికారులు అంజనేయులు హర్షవర్ధన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

